# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 15, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





## రాత్రికి రాత్రే అక్రమంగా యూరియా తరలింపు

అర్ధరాత్రి తరలింపు అంతర్య మేమిటి

2లో...




## రుణాలకు ఉద్యమ్ ఆధార్ నమోదు

**పకడ్బందీగా అమలు చేస్తున్న బ్యాంకులు**

**పట్టణాల్లో ఉండే సంఘాలకు నమోదు తప్పనిసరి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త

స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు ప్రభుత్వము పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మహిళా సాధికారతకై ప్రభుత్వము ఎన్నో చర్యలు తీసుకుంటుంది. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు వివిధ పథకాల కింద రుణ సౌకర్యం కల్పిస్తుంది. మహిళలు పొదుపు పాటిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారు. ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా ప్రభుత్వము మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, విద్యార్థులకు యూనిఫాం కుట్టించడము, చాక్ పీస్ ల , కొవ్వొత్తుల తయారీ పాఠశాలల్లో కూరగాయలు, సరుకులు తదితర టెండర్లు కూడా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వము అప్పగిస్తుంది. దీంతో వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. చౌక ధర దుకాణాలు కూడా మహిళలకు కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన మహిళలు రుణాలు పొందాలంటే ఉద్యమ్ ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి. మున్సిపాలిటీల పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పనిసరిగా ఉద్యమ్ ఆధార్ నమోదు చేయించుకోవాలని నిబంధనలు విధించారు.

2 లో..




2 లో..

## స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో... లేనట్లేనా?

**బిల్లు ఆమోదం అయ్యేనా ఎన్నికలు జరిగేనా...**

ప్రభాతవార్త, కొనరావుపేట

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ నెలాఖరులోగా ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశాలు ఉండగా.. దీనిపై మళ్లీ హైకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. దీంతో.. స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారయ్యే వరకు ఎన్నికలకు వెళ్లకూడదని



## భార్యను హతమార్చిన భర్త

రామగిరి ప్రభాతవార్త

కట్టుకున్న వాడే కాళయముడయ్యాడు. మండలంలో పట్టపగలే దారుణ హత్య. ఆదివారం మధ్యాహ్నం కుటుంబ కలహాల కారణంతో భార్యను భర్త హతమర్చిన ఘటన రామగిరి మండలంలో చోటుచేసుకుంది. రామగిరి మండలం సెంటినరీ కాలనీ వకీల్ పల్లె ప్లాట్స్ లో గంత కొంతకాలం నుండి నివసిస్తున్న పూసాల రమాదేవి దంపతులకు 13 సంవత్సరాల క్రితం పెళ్లయింది. వారికి ముగ్గురు సంతానం కాగా భర్త కృపాకర్ సింగరేణిలో ప్రైవేట్ కాంట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. భార్యాభర్తలిద్దరికీ తరచూ గొడవలు కావడంతో భార్య అప్పుడప్పుడు పుట్టింటికి వెళ్ళేది.నెల రోజుల క్రితం పుట్టింటి వద్ద నుండి ఆదివారం సెంటినరీ కాలనీ వకీల్ ప్లాట్స్ లోని తన ఇంటికి వచ్చిన రమాదేవి వచ్చి



రాగానే భార్యాభర్తలకి మళ్లీ గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో భార్యను ఇంటి వద్దనే హత్య చేసిన భర్త తన తల్లి,తండ్రి తో పాటు ముగ్గురు పిల్లలను తీసుకుని పరారీ లో ఉన్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రామగిరి ఎస్సై పోలీసు సిబ్బందితో కలిసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రుణాలకు ఉద్యమ్ ఆధార్ నమోదు

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పరిధిలో స్వయం సహాయక సంఘాలు రుణం పొందాలంటే సభ్యులంతా ఆధార్ నమోదు తప్పనిసరి. బ్యాంకులు సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు పకడ్బందీగా ఉద్యమ్ ఆధార్ నమోదు చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం చిన్న తరహా వ్యాపారాలు సాగించే వారంతా బ్యాంకు రుణాలు విధిగా తీసుకోవాలని ఆర్బిఐ నిబంధనలు జారీచేసినప్పటికీ పకడ్బందీగా అమలు జరగలేదు. ఇటీవల కాలంలో పట్టణాల్లో ఉండే స్వయం సహాయక సంఘాల కు లింకేజీ తప్పనిసరి చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే బ్యాంకులు ఈ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. సంఘాలలోని సభ్యులంతా బ్యాంకులకు వెళ్లి ఉద్యమ్ ఆధార్ నమోదు చేసుకుంటున్నారు. నమోదు కాగానే వెంటనే 50వేల రూపాయలు రుణం తీసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. రుణం తీసుకున్న తర్వాత ప్రతినెల రూ.2,500 తిరిగి చెల్లించాలి. చిన్న తరహా పరిశ్రమలు స్థాపించేవారు కనీసం లక్ష రూపాయల నుంచి 20 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. ఈ అవకాశాన్ని కల్పించారు. ఈ రుణాన్ని సొంత అవసరాలకు వినియోగించుకోకుండా సద్వినియోగం చేసుకునేలా కొత్త విధానము అమలుకు ప్రభుత్వము నాంది పలికింది. పట్టణాల పరిధిలోని సంఘాల్లో సభ్యులైన మహిళలంతా ఆధార్ నమోదు చేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఉద్యమ ఆధార్ కార్డు తీసుకోవాలంటే ఆధార్ మనకు ఖాతాతో పాటు పాన్ కార్డు ఉండాలి. ఆధార్ కు పాన్ కార్డు అనుసంధానం చేస్తారు. వ్యాపార నిమిత్తం రుణం తీసుకుంటే ట్రేడ్ లైసెన్స్ అధికారుల నుంచి ధ్రువపత్రాలు పొందాలి. పాన్ , ఆధార్లో తప్పులు ఉండకూడదు. వీటితో దరఖాస్తు చేస్తే ఉద్యమ్ ఆధార్ కార్డు వస్తుంది. జిల్లాల్లో ఎంతోమందికి పాన్ ఉన్న ఆధార్ తో అనుసంధానం చేయలేదు.

ఈ ప్రక్రియ చేసుకోవాలంటే కనీసం 15 రోజుల పాటు సమయం తీసుకుంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు జారీ కాగానే ప్రక్రియను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వము వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో లేనట్లేనా..?

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. గవర్నర్‌కు పంపిన బిల్లు ఆమోదం పెండింగ్‌లో ఉండడంతో దీనిపై ఏం చేయాలనేది ప్రభుత్వ పెద్దలు అంతర్గతంగా సమాలోచనలు చేస్తున్నారు. ఎలా ముందుకెళ్లాలనే అంశంపై విస్తృతంగా చర్చిస్తున్నారు. సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే హైకోర్టు గడువు రేవంత్ ప్రభుత్వాన్ని తరముకొస్తుంది. ఒకవైపు.. గవర్నర్ ఆమోద ముద్ర వేయకపోవడం.. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనే నిబంధనలతోనూ స్థానిక ఎన్నికల నిర్వహణపై రేవంత్ ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇక. ఆయాపరిణామాలతోనే స్థానిక ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం మళ్లీ హైకోర్టుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. సమయం కలిసి వస్తే.. లాంగ్ పోస్ట్‌పోన్‌కు కూడా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉండడంతో.. ఈ ఎన్నిక తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఆలోచిస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వీలైనంత త్వరగా జరిగితే.. ఆపై.. అక్టోబర్ చివరి నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ కూడా స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలపై త్వరలోనే హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. మొత్తంగా.. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలపై సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం పట్టుదలగా ఉండడంతోపాటు.. హైకోర్టును గడువు కోరేందుకు యోచిస్తున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికలు మళ్లీ వాయిదా పడడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే.. స్థానిక సంస్థల ఎన్నికలపై గతంలోనే సీరియస్ కామెంట్స్ చేసిన హైకోర్టు.. ప్రభుత్వం మళ్లీ గడువు కోరితే ఎలా రియాక్ట్ అవుతుందనేది కూడా ఆసక్తి రేపుతోంది.

## రాత్రికి రాత్రే అక్రమంగా యూరియా తరలింపు

**మంథని రూరల్ ప్రభాతవార్త**

రైతులకు సరిపడా యూరియా వస్తుంది ఎవరు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ఒక పక్కన అధికారులు చెప్తున్నా మరోపక్క రాత్రికి రాత్రి ఎరువుల దుకాణాలకు వారికి కావాల్సి నవారు యూరియా బస్తాలను తరలించుకుపోయారు.

మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో ఫెర్టిలైజర్ షాప్ నుండి షాప్ యజమానికి దగ్గరగా ఉన్న రైతులకు ఆదివారం రాత్రి యూరియా పంపిణీ చేయడం జరుగుతుంది అగ్రికల్చర్ ఏడిఏ ఆదివారం రైతులకు సమాచారం అందించి సోమవారం యూరియా రైతులకు అందుబాటులో ఉంటుందని 2250 బస్తాలు యూరియా మంథని మండలంలో అందుబాటులో ఉంటుందని ప్రెస్ నోట్లో పేర్కొన్నారు.

దీనికి విరుద్ధంగా ఫెర్టిలైజర్ షాప్ యజమానులు మాకు అడ్డు లేదని ధనార్జన ధ్యేయంగా రాత్రి రాత్రి యూరియా పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ విషయం పైన సంబంధిత అధికారులకు సమాచారం అందించిన వారు స్పందించకపోవడం విశేషం.

ఒకపక్క మంథని ప్రాంతంలోని రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించాలనే సంకల్పంతో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తుండగా అధికారులు మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరించడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి.

# దిగివచ్చిన సన్న బియ్యం ధరలు

### రేషన్ బియ్యం తో తగ్గిన ధరలు

### క్వింటాలుకు రూ.1000 వెయ్యి వరకు తగ్గింపు

### ప్రజలపై తగ్గిన ఆర్థిక భారం



**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** గత కొద్ది నెలలుగా ఆకాశం అంటిన సన్న బియ్యం ధరలు దిగి వచ్చాయి. క్వింటాలుకు వెయ్యి రూపాయలు తగ్గడంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఊరట లభించింది. గత ఆరు నెలలుగా ఎగిసి పడిన సన్న బియ్యం ధరలు ఇప్పుడు భారీగా తగ్గుముఖం పట్టాయి. ఒకప్పుడు క్వింటాలుకు ఐదు వేల నుండి 6000 రూపాయల వరకు వెచ్చించాల్సి వచ్చి నా సామాన్య కుటుంబాలపై పెనుబారం పడేది. ప్రస్తుతం అవే బియ్యం క్వింటాలుకు రూ.4500 లోపే ధర పలుకుతుంది. సగటున క్వింటాలుకు వెయ్యి రూపాయల తగ్గడంతో పేద మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో పేద ప్రజలకు జూన్ నెల నుండి సన్న బియ్యం అందజేస్తుంది. ఈ సన్న బియ్యం కారణంగా పేద ప్రజలు వాటినే తింటున్నారు. గతంలో రేషన్ షాప్ ద్వారా ప్రజలకు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని తినకుండా అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. రేషన్ కార్డు ఉన్నవారికి ఉచిత బియ్యం సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో వాటిని అమ్మకుండా వండుకొని తింటున్నారు. గతంలో దొడ్డు బియ్యం దళారులకు అమ్ముకొని మార్కెట్లో ఉన్న సన్న బియ్యం కొనుగోలు చేయడంతో సన్నబియ్యంకు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం ప్రభుత్వమే నేరుగా సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఉచిత రేషన్ బియ్యాన్ని తింటున్నారు. గతంలో మార్కెట్లో జైశ్రీరామ్ పాత బియ్యం ధరలు క్వింటాకు రూపాయలు 7500 వరకు దూసుకెళ్లింది. ఇప్పుడు అదే బియ్యం రూ. 6 వేల లోపే దొరుకుతున్నాయి. ఇప్పుడు అదే కొత్త బియ్యం 6000 రూపాయలు లోపు దొరుకుతున్నాయి. హెచ్ఎంటి బియ్యం 6000 నుండి 4500 రూపాయల కు పడిపోగా, బిపిటి బియ్యం రూపాయలు 5500 నుండి 4300 వరకు తగ్గింది. అలాగే తెలంగాణలో అత్యధికంగా అమ్ముడై తెలంగాణ సోనామసూరి ఆర్ఎన్ఆర్ బియ్యం ధర రూపాయలు 5800 నుండి 4600 కు పడిపోయింది ఇప్పుడు అదే బియ్యం రూపాయలు 4300 లభిస్తున్నాయి. రేషన్ కార్డుల లబ్ధిదారులు రాష్ట్రంలో సుమారు 99 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వాలు లెక్కలు చెబుతున్నాయి వీటికి చెందిన 3.20 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రతినెల సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో సహజంగానే మార్కెట్లో సన్న బియ్యం ధరలు పడిపోయాయి. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని వినియోగిస్తున్నారు. బియ్యం ధరల పతనానికి కారణమైన ఉచిత బియ్యంలో నూకల శాతం ఎక్కువగా ఉండడంతో అన్నం ముద్దగా మారుతుంది. ఉచిత బియ్యంతో మార్కెట్లో సన్న బియ్యం ధర పతనానికి ఉచిత బియ్యం కారణంగా తెలుస్తుంది. మొత్తంగా ప్రభుత్వం చెప్పిన సన్న బియ్యం పంపిణీ మార్కెట్లో బియ్యం ధరల పతనానికి కారణమైంది. పేద మధ్యతరగతి ప్రజలు అదనపు ఖర్చు లేకుండా నాణ్యమైన బియ్యం పొందుతున్నారు.

# న్యాయం గెలిచింది.

**బాధితుడు ఉన్న అంబులెన్సు వద్దకే వచ్చి విచారణ చేపట్టిన జడ్జి.**

**కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని భీమా సంస్థకి దేశాలు.**

**బాధితులకి కోటి రూపాయల పరిహారం చెల్లిస్తామని అంగీకరించిన భీమా సంస్థ**



**వెంకటాపురం ప్రభాత వార్త,** వెంకటాపురం గ్రామానికి చెందిన జాపతి వెంకటేశ్వర్లు పురుగు మందుల దుకాణంలో గుమస్తాగా, ఆయన భార్య పద్మ రైతు కూలీగా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. చిన్న కుమారుడు జాపతి దీక్షి త్(22) బాచుపల్లిలో ఇంజినీరింగ్ రెండో ఏడాది చదువుతున్నాడు. 2023 ఆగస్టు 12న తన స్నేహితులతో కలిసి ఓ అద్దె కారులో అనంతగిరి హిల్స్‌కు విహార యాత్రకు వెళ్లారు. మార్గంమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దీక్షి త్ తలకు తీవ్ర గాయం కావడంతో శరీరం చచ్చుబడిపోయింది. తల్లిదండ్రులు తమ స్తోమతకు మించి... సుమారు రూ.60 లక్షల వరకు అప్పు చేసి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. బాధితుడికి రూ.1.50 కోట్ల పరిహారం చెల్లించాలని గో డిజిట్ ఇన్సూరెన్స్ సంస్థపై కేసు వేశారు. ఈ క్రమంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో ఈ కేసు విచారణకు వచ్చింది. బాధితుడు అంబులెన్స్‌లో ఉన్నట్లు తెలుసుకున్న న్యాయ సేవాసమితి ఛైర్‌పర్సన్, 12వ అదనపు చీఫ్ జడ్జి షౌకత్ జహాన్ సిద్దిఖీ నేరుగా అంబులెన్స్ దగ్గరికి వెళ్లారు. బాధితుడి, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకున్నారు. నెల రోజుల్లోపు రూ.కోటి పరిహారం చెల్లించాలని, ఆ మొత్తాన్ని నేరుగా బాధితుడి అకౌంట్‌లో జమ చేయాలని భీమా సంస్థను ఆదేశించారు. అందుకు భీమా సంస్థ ప్రతినిధులు అంగీకరించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ వేగ కళ్యాణి ప్రకటనలో తెలిపారు. ఆదివారం తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ కన్నెపల్లి గ్రామం లో జరిగిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఊరట్టం గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబెర్ చర్ప వెంకటరమణ ఆధ్వర్యంలో 30 బి అర్ ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులు అవుతున్నారని తెలిపారు. ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి ఆ 30కుటుంబాలను పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారని పేర్కొన్నారు . అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రేగా కళ్యాణి మాట్లాడుతూ మేడారం జాతరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. దసరా తర్వాత ఇంకా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు కృషి చేస్తుందని తెలిపారు. కొంతమంది ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, గత ప్రభుత్వం లో నష్ట పరిహారం ఎందుకు ఇవ్వ లేదో చెప్పాలని బి అర్ ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గుడి అభివృద్ధి విషయం కూడా రాజకీయం చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమం లో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోర్నిబెల్లి సావిత్రి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నర్సయ్య, మాజీ సర్పంచ్ గణపతి, సీనియర్ నాయకులు కాక సారయ్య, కిరణ్, చెర్ప నేతాజీ, గొంది సరిత తదితరులు పాల్గొన్నారు.



# చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని, చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు. అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. 600800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి, వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతూ.. విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణారి, సిరం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, మైలారం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజశేఖర్, డాక్టర్ వెంకన్న, కీసర యశ్వంత్, మామిండ్ల లక్ష్మీ మ్రరాజ్యం, హరీష్ గౌడ్, తడక రాజు, ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలకు ఎఐటియుసి ముందుకు రావాలి

### -జిఎల్‌బికెఎస్ గౌరవ సలహాదారు టి.శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ, హామీల అమలు, నూతన గనులకై ఎఐటియుసి ఐక్య ఉద్యమాలకు ముందుకు రావాలని ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికెఎస్) గౌరవ సలహాదారు టి.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గోదావరిఖనిలో జిఎల్‌బికెఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టి.శ్రీనివాస్ మాట్లాడారు. సింగరేణి ఎన్నికల సందర్భంగా ఎఐటియుసి, ఐఎన్‌టియుసి సంఘాలు కార్మికులకు ఆదాయ పన్ను రద్దు, పెర్క్స్, సొంత ఇంటి పథకం, నూతన గనులు, వారసత్వ ఉద్యోగాలు, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, డిస్మిస్ కార్మికులకు ఉద్యోగాలు, ఈపి ఆపరేటర్లు, ట్రేడ్స్ మెన్, సూపర్వైజర్ల ప్రమోషన్స్, మారుపేర్ల కార్మికుల సమస్య, గిస్మిస్ కార్మికులకు వన్‌టైం సెటిల్‌మెంట్ తదితర హామీలు ఇచ్చి, హామీ లేవి నేటికి అమలుకు నోచుకోలేదని అన్నారు. అధికార పార్టీ యూనియన్‌కు అనుచితమైన ప్రాధాన్యతనిస్తూ సింగరేణిలో కార్మిక సంఘాల చట్టబద్ధమైన హక్కులు గుర్తింపు ప్రాధాన్యతను యాజమాన్యం విస్మరిస్తుందని అన్నారు. కార్మికులు ఎన్నుకున్న గుర్తింపు సంఘానికి కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం ఇవ్వాల్సిన గుర్తింపును ఇవ్వకుండా స్ట్రక్చర్ మీటింగ్‌లో జరిగిన అంగీకారాలను అమలు చేయడానికి మొండిగా నిరాకరించటం కార్మిక వ్యతిరేకమైనదన్నారు. గుర్తింపు సంఘంగా తమ హామీలను అమలు చేయించాల్సిన బాధ్యత ఎఐటియుసిపై ఉందని అన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయించడానికి ఇప్పటికైనా ఐక్య పోరాటాల నిర్మాణానికి ఎఐటియుసి ముందుకు రావాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య, నాయకులు ఎ.వెంకన్న, డి.బ్రహ్మానందం, ఎండి.రాసుద్దీన్, గౌని నాగేశ్వర రావు, ఈ.నరేష్, టి.శ్రీనివాస్, జి.మల్లేష్, ఎస్.నర్సింగం, ఐ.రాజేశం, ఎం.సిద్ధయ్య, కొండపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## 15న చంద దుర్గయ్య 42వ వర్ధంతిని జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఏఐటియుసి నాయకులు చంద దుర్గయ్య 42వ వర్ధంతి సందర్భంగా ఈనెల 15 గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో దుర్గయ్య వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి కార్మిక సోదరులు, ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు అచ్చయ్య మృతి

బయ్యారం, సెప్టెంబర్14, ప్రభాతవార్త:

బయ్యారం మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చెన్నబోయిన అచ్చయ్య(99)అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. 1956కు ముందు బయ్యారం, గార్ల మండలాల్లో రజాకార్లపై పోరాటం సాగించి రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన యోధుడిగా పేరుపొందారు. అచ్చయ్య భౌతిక దేహాన్ని సందర్శించి పలువురు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు.

## రిపోర్టర్ రమేన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే




ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల ఈనాడు రిపోర్టర్ దాసరి రమేష్ మాతృమూర్తి అయిన దాసరి రాధమ్మ సంవత్సరీకం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కనగర్తి గ్రామంలో వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటాలకి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం దాసరి లింగమూర్తి, ఈనాడు విలేఖరి దాసరి రమేష్ లతోపాటు కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపారు ఎమ్మెల్యే విజయ రమణారావు వెంట మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి మహేందర్ రెడ్డి, జాగిరి కిషోర్ గౌడ్, ఉడిగే సదయ్య, కోడం శ్రీనివాస్, కత్తర్ల రామకృష్ణ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ యువతి మృతి

ప్రభాతవార్త, పెగడపల్లి:



మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు సుప్రియ (27) చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందిందని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుప్రియ గత కొంతకాలం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రోజున మధ్యాహ్నం బ్లాక్ రోజు పౌడర్ తాగగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు. మృతురాలి సుప్రియకు రెండు , మూడు సంవత్సరాల ఇద్దరు కుమారులు. సుప్రియ తండ్రి మోదుంపల్లి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


## అటవీశాఖ అధికారి విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు

మెట్ పల్లి, ప్రభాతవార్త:

పట్టణ శివారులో గల గుండా గుట్ట వద్ద శనివారం రాత్రి అక్రమ మొరం రవాణా చేస్తున్న వారిని నివారించడానికి వెళ్లిన అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ ఆదివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. దండుగుల రమేష్ ,వెంకటేష్ , దండుగుల నవీన్ మరి కొంత మంది కలిసి అక్రమంగా మొరం తవ్వుతూ దానిని రవాణా చేస్తున్నారని సమాచారం రాగా.. ఫారెస్ట్ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ అరుణ్, అతని సిబ్బంది తో సహా అట్టి తవ్వకాలను ఆపమని చెప్పగా అతని మాట వినకుంవారి ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించి, ప్రభుత్వ వాహనాలను ట్రాక్టర్ల తో కందకం లోకి నెట్టి వేసినట్లు తెలిపారు. కాగా ఫారెస్ట్ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ బోల్లోజీ అరుణ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు గొర్రెలు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బతికేపెల్లి గ్రామానికి చెందిన పరిసే రాజయ్యకు చెందిన రెండు గొర్రెలు ఆదివారం విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. తనకున్న గొర్లు మేత మెపడానికి గ్రామంలోని కొండాయపల్లె గండి వద్దకు తీసుకోని వెళ్లగా ట్రాన్స్ఫర్ దగ్గరికి వెళ్లిన. రెండు గొర్లు కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే కుప్పకూలిపోయాయి. రెండు గొర్లు మృతి చెందడంతో రాజయ్య రూ. 30 వేలు నష్టం వాటిల్లిం ధని ప్రభుత్వం ఆదుకోవాలని రాజయ్య వాపోయాడు . తరచూ రైతులు గేదెలు, గొర్లు తిరిగే ప్రాంతం కాబట్టి ట్రాన్స్ఫర్మర్ చుట్టూ కంచె లేకా ప్రమాదం జరిగిందని స్థానిక రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కడుపు నొప్పితో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ డిగా హారిక (17) అనే విద్యార్థి ఆదివారం కడుపునొప్పి వివరించలేక తన ఇంట్లో బెడ్ రూం లో ఎరుపు రంగు చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, విద్యార్థి తండ్రి గంగాధర్ లారీ డ్రైవర్‌గా కుటుంబాన్ని పోషిస్తున్నాడు. విద్యార్థి తల్లి వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# న్యాయం గెలిచింది.

బాధితుడు ఉన్న అంబులెన్సు వద్దకే వచ్చి విచారణ చేపట్టిన జడ్జి.

కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని భీమా సంస్థకి దేశాలు.

బాధితులకి కోటి రూపాయల పరిహారం చెల్లిస్తామని అంగీకరించిన భీమా సంస్థ



**వెంకటాపురం ప్రభాత వార్త,** వెంకటాపురం గ్రామానికి చెందిన జాపతి వెంకటేశ్వర్లు పురుగు మందుల దుకాణంలో గుమస్తాగా, ఆయన భార్య పద్మ రైతు కూలీగా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. చిన్న కుమారుడు జాపతి దీక్షిత్(22) బాచుపల్లిలో ఇంజినీరింగ్ రెండో ఏడాది చదువుతున్నాడు. 2023 ఆగస్టు 12న తన స్నేహితులతో కలిసి ఓ అద్దె కారులో అనంతగిరి హిల్స్‌కు విహార యాత్రకు వెళ్లారు. మార్గంమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దీక్షిత్ తలకు తీవ్ర గాయం కావడంతో శరీరం చచ్చుబడిపోయింది. తల్లిదండ్రులు తమ స్తోమతకు మించి... సుమారు రూ.60 లక్షల వరకు అప్పు చేసి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. బాధితుడికి రూ.1.50 కోట్ల పరిహారం చెల్లించాలని గో డిజిట్ ఇన్సూరెన్స్ సంస్థపై కేసు వేశారు. ఈ క్రమంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో ఈ కేసు విచారణకు వచ్చింది. బాధితుడు అంబులెన్స్‌లో ఉన్నట్లు తెలుసుకున్న న్యాయ సేవాసమితి ఛైర్‌పర్సన్, 12వ అదనపు చీఫ్ జడ్జి షౌకత్ జహాన్ సిద్దిఖీ నేరుగా అంబులెన్స్ దగ్గరికి వెళ్లారు. బాధితుడి, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకున్నారు. నెల రోజుల్లోపు రూ.కోటి పరిహారం చెల్లించాలని, ఆ మొత్తాన్ని నేరుగా బాధితుడి అకౌంట్‌లో జమ చేయాలని భీమా సంస్థను ఆదేశించారు. అందుకు భీమా సంస్థ ప్రతినిధులు అంగీకరించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ వేగ కళ్యాణి ప్రకటనలో తెలిపారు. ఆదివారం తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ కన్నెపల్లి గ్రామం లో జరిగిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఊరట్టం గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబెర్ చర్ప వెంకటరమణ ఆధ్వర్యంలో 30 బి అర్ ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి ఆ 30కుటుంబాలను పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారని పేర్కొన్నారు . అనంతరం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగా కళ్యాణి మాట్లాడుతూ మేడారం జాతరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. దసరా తర్వాత ఇంకా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు కృషి చేస్తుందని తెలిపారు. కొంతమంది ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, గత ప్రభుత్వం లో నష్ట పరిహారం ఎందుకు ఇవ్వ లేదో చెప్పాలని బి అర్ ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గుడి అభివృద్ధి విషయం కూడా రాజకీయం చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమం లో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోర్నిబెల్లి సావిత్రి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నర్సయ్య, మాజీ సర్పంచ్ గణపతి, సీనియర్ నాయకులు కాక సారయ్య, కిరణ్,చెర్ప నేతాజీ, గొంది సరిత తదితరులు పాల్గొన్నారు.

## 29 న సద్దుల బతుకమ్మ, 2 న దసరా పండుగలు జరుపుకోవాలి

**శాలిగౌరారం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14.** శాలిగౌరారం మండల బ్రాహ్మణ మిత్ర బృందం ఆధ్వర్యంలో రామడుగు వెంకట్రామశర్మ అధ్యక్షతన సమావేశమై పండుగ తేదీలను నిర్ణయించారు. ఈ నెల 21 న ఆదివారం ఎంగిలి పువ్వు బతుకమ్మ, 22 సోమవారం నుంచి శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభం, 29 న సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ, అక్టోబర్ 2 న గురువారం విజయదశమి (దసరా) పండుగ చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రజలు ఈ పండుగలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణులు, పురోహితులు వావిలాల వేణునాథ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, కొడవటి గంటి సుబ్రహ్మణ్య శర్మ, కొండగడప వెంకటేశ్వర శర్మ, వావిలాల లక్ష్మి ప్రసాద్ శర్మ, ఇనుగంటి లక్ష్మీనరసయ్య శర్మ, అమ్మనబోలు వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పట్ల జువ్వాడికి సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ 17 వార్డు లో ఆదివాసీ నాయకపోడ్ సంఘం భవనానికి కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రూ. 3 లక్షలు నిధులు మంజూరు కాగా అట్టి భవనం పూర్తి అయింది. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావును నాయకపోడు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం జువ్వాడి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా అర్హులైన ప్రతిఒక్కరికి ఇస్తామని, సంఘభవనానికి మరిన్ని నిధులు కేటాయిస్తామని , గత పది సంవత్సరాలు తెరాస నాయకులు వారు అభివృద్ధి చెందారు తప్ప ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదన్నారు. గతంలో 17 వార్డు లో రత్నాకర్ రావు గారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు సోగ్రబి కౌన్సిలర్ గా ఉండి ఈ ప్రాంతంలో రోడ్ లు కరెంట్ బోర్లు నల్లాలు, డ్రైనేజ్ లు వంటి అభివృద్ధి తప్ప ,ఇక్కడ తెరాస పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ చైర్మన్ అన్నం లావణ్య అనీల్, 17 వార్డు మాజీ కౌన్సిలర్ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోగ్రబి, అక్బర్, టెంపుల్ చైర్మన్ పిట్టల నరేశ్, ఆదివాసీ నాయకపోడ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు తైక్వాండో క్లబ్ ప్లేయర్స్

కోరుట్ల, ప్రభాతవార్త :




జోగులాంబ గద్వాల జిల్లాలో 12, 13, 14 తేదీలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారిచే నిర్వహించబడిన థర్డ్ తెలంగాణ స్థాయి తైక్వాండో పోటీలలో కోరుట్ల మెట్ పల్లి పట్టణాలకి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్ 22 మంది పాల్గొని రాష్ట్రస్థాయిలో నాలుగు గోల్డ్ మెడల్స్,ఆరు సిల్వర్ మెడల్స్ , ఏడు బ్రాంచ్ మెడల్ వివిధ వెయిట్ కేటగిరీలో ఫైటింగ్ విభాగంలో, పూమ్సే విభాగంలో సాధించడం జరిగింది. ఇందులో ఆరుగురు ప్లేయర్స్ నవంబర్ 7వ తారీఖున ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం రాయబరేలి లో జరిగే జాతీయ తైక్వాండో ఛాంపియన్షిప్ కి అర్హత సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కురువ శ్రీహరి, ప్రెసిడెంట్ శ్రీనివాస్ , ట్రెజరర్ జి సంతోష్ కుమార్ లు ప్లేయర్స్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్ , నేషనల్ తైక్వాండో కోచ్ మాస్టర్ నావనంది రమేష్, ప్లేయర్స్ పాల్గొన్నారు .




## రాజయ్య నీతి శతకం పుస్తకావిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బొమ్మల మేడిపల్లికి చెందిన కొత్తూరు రాజయ్య రచించిన రాజయ్య నీతి శతక పుస్తకాన్ని స్థానిక సి. ప్రభాకర్ గ్రంథాలయం ఆవరణలో ప్రముఖ కవి ఒటారికారి చిన్న రాజన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టింది ప్రతిదీ గిట్టుతుంది కానీ పుస్తకానికి మరణం లేదన్నారు. పుస్తకాన్ని మించిన నేస్తం లేదని అది తరగని సంపాదని కొనియాడారు. అనంతరం పుస్తకాన్ని రచించిన రాజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రభాకర్ గ్రంథాల నిర్వాహకులు, కవులు చిన్న విశ్వనాథం, నాగరాజు, శ్యాంసుందర్, విద్యాసారయ్య, బద్ది నరసయ్య,కళ్యాణ చారి, రాజకుమార్, ముక్రం, శంకర్, నరేందర్, రాజబోసు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ కలయిక..

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని తొంబరావుపేట గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు గ్రామ ప్రజలతో కలిసి తేనీటి విందులో పాల్గొని, ప్రజలతో కలిసి ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ మండలంలో, నియోజకవర్గంలో చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. మన మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని, ఏవైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాలేజీ చైర్మన్ మార్గం నర్సా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు ఉరుమట్ల నర్సయ్య, మామిడి శేఖర్, రాజారెడ్డి, రాంరెడ్డి, రాజారాం, తొంబరావుపేట నాయకులు కుల సంఘా పెద్దలు, రైతులు పాల్గొన్నారు...

## విశ్వకర్మ జాతీయ పురస్కార్ అవార్డు అందుకున్న అంగడి ఆనంద్ కుమార్

భీమారం, ప్రభాత వార్త్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన విశ్వ పరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ వరల్డ్ రికార్డ్ సంయుక్త నిర్వహణలో విశ్వకర్మ జాతీయ పురస్కార్ అవార్డును భీమారం మండలం వెంకట్రావు పేట్ గ్రామానికి చెందిన జిర్ప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ ఆదివారం హుస్నాబాదులో అవార్డు అందుకున్నారు. సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడెం లింగమూర్తి, అక్కినపల్లి భాస్కర చారి, విష్ణువర్, అద్దంకి నాగరాజు ఆశ్చర్య, రాజకుమార్ చారి అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల యూత్




కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి, సీనియర్ యూత్ కాంగ్రెస్ యువ నాయకుడు బొమ్మన ప్రశాంత్, బోలోజి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ రైతులకు పోడుభూముల ఆధారంగా యూరియా పంపిణీ

## -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లోని రైతులకు వారు సాగుచేస్తున్న పోడుభూముల ఆధారంగా యూరియా పంపిణి చేయాలని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంపై బీజెపి కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ లో బిజెపి పార్టీ కనుమరుగవుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు యూరియా అవసరం లేకున్నా క్యూలైన్లో నిల్చొని యూరియా బస్తాలను బ్లాక్‌లో విక్రయిస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గత కొన్నేళ్లుగా సాగుచేస్తున్న గిరిజన రైతులకు యూరియా అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడిఏ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన అధికారులు

**బయ్యారం,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



గత రెండు రోజుల క్రితం మండలంలోని గాలివాన, ఈదురుగాలుల బీభత్సానికి మండలంలోని జగత్రావుపేట, రెడ్యతండా, బీమ్లతండా, బోటితండా, కొత్తూరు, కోయగూడెం తదితర ఏజెన్సీ గ్రామాల్లో చేతికందే దశలో ఉన్న మొక్కజొన్న పంట నెలవాలిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో విజయలక్ష్మిలు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక పంపి నష్టపరిహారం అందేవిధంగా చూస్తామని మొక్కజొన్న పంట బాధిత రైతులకు హామి ఇచ్చారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి బీమ్లతండా, కొత్తూరు రహదారి మధ్యలో కల్వర్టు కూలిపోవడంతో అటువైపు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కూలిపోయిన కల్వర్టు ప్రాంతాన్ని సందర్శించి మరామత్తులు జరిగే విధంగా పనులు చేపట్టాలని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రామచంద్రాపురం గ్రామంలోని రైతు సహకార సబ్‌సెంటర్‌ను తహశీల్దారు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అక్కడి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, ఎస్సై తిరుపతి, వెంకటపతి, కిషన్‌నాయక్, లక్ష్మి, రమేష్, వీరన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరికి యూరియా అందుతుంది

## -పోలీస్‌శాఖ నుండి కృషిచేస్తాం

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**బయ్యారం,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



జిల్లాలో పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులందరికి యూరియా అందేవిధంగా పోలీస్‌శాఖ నుండి కృషిచేస్తామని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. ఆదివారం బయ్యారం మండలంలోని పరిసర గ్రామాల్లో రైతువేదికల్లో యూరియా పంపిణీని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రైతులు యూరియా తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో రైతు సంక్షేమం కోసం అవసరమైన యూరియా ప్రతి ప్రాంతానికి పంపిణీ జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న స్టాక్ ప్రకారం అన్ని మండలాలకు సరఫరా జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. యూరియా కంటే మీ ప్రాణం ముఖ్యమని ద్విచక్ర వాహనాలపై బస్తాలు తీసుకెళ్లేట ప్పుడు ప్రమాదాల బారిన పడకుండా నెమ్మదిగా ప్రయాణించాలన్నారు. యూరియా పంపిణీలో రైతులు అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, బయ్యారం సీఐ రవికు మార్, ఎస్సై తిరుపతి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులందరికి యూరియా పంపిణీ జరిగేలా చూడాలి

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**గార్ల,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



మండలంలోని రైతులందరికి యూరియా పంపిణీ జరిగేలా చూడాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ముల్కనూరు రైతువేదికలో యూరియా పంపిణీ కేంద్రాన్ని ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. యూరియా పంపిణీని వేగవంతం చేయాలన్నారు. ఎస్పి వెంట సీఐ రవికుమార్, సీఐ ఉపేందర్, ఎవో రామారావు, ఎస్సై రియాజ్‌పాషా, ఏఈవో మేఘన, కిరణ్, సిఈవో సింగం వెంకటేశ్వర్లు ఉన్నారు.

# యూరియా పంపిణీ రైతులకు సజావుగా సాగుతుంది

## -గార్ల ప్రత్యేక అధికారి హరిప్రసాద్



**గార్ల,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

మండలంలోని రైతులందరికి యూరియా పంపిణీ సజావుగా సాగుతుందని గార్ల మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులందరికి యూరియా పంపిణి జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో నాలుగు క్లస్టర్ రైతువేధికలో యూరియా పంపిణీకి ఏర్పాటు చేసి పంపిణీ చేస్తున్నామని ఇప్పటి వరకు 877మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణి చేశామన్నారు. గార్ల శేరిపురం పోచారం, ముల్కనూర్ క్లస్టర్ రైతువేధికలో వ్యవసాయ శాక రెవెన్యూ, పంచాయతీరాజ్ పోలీస్ శాఖల సమన్వయంతో పంపిణి జరుగుతుందన్నారు. యూరియా పంపిణీలో రైతులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు శారధ, ఎంపిడిఓ మంగమ్మ, ఎస్సై రియాజ్‌పాషా, ఏవో రామారావు, ఏఈవో కిరణ్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైభవంగా దశ్ లక్ష్మణ్ పర్వ్

## -జైనుల ఆధ్వర్యంలో మహావీరుని శోభాయాత్ర

**గార్ల,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



దశ్ లక్ష్మణ్ పర్వ్ చివరి ఆదివారం రోజున జైన మతస్థుల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జైన మతానికి చెందిన భక్తులు 10రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఒక్కపొద్దులు పాటించి మందిరంలో తమ ఆరాధ్యదైవమైన మహావీంకు నిష్టగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై మహావీర్ విగ్రహాన్ని అలంకరించి మహిళలు గంధం, పుసుపురంగు, పురుషులు తెలుపురంగు దుస్తులు ధరిచి శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్రలో మహావీర్ బోధించిన సిద్దాంతాలైన అహింస పరమో ధర్మ, ప్రపంచ మంతా శాంతితో ఉండాలని నినాదాలు చేస్తూ పాటలు, భజనలు, నృత్యాలతో పురవీదులు మారుమోగాయి. ప్రతి ఒక్కరు అహింసా మార్గంలో నడువాలని, జియో ఔర్ జీనేదో (నీవు బ్రతుకు, ఇతరులను బ్రతుకనివ్వు) పవిత్ర సందేశాలను జైన పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదా మహావీర్ జైన్, గోదా నితిన్‌జైన్, మహేంద్ర కుమార్‌జైన్, మహేందర్‌జైన్, కాలా వినోద్‌కుమార్‌జైన్, విమల్‌కుమార్‌జైన్, గోదా వినోద్‌జైన్, కాలా నిలేష్ జైన్, నితేష్‌జైన్, విజయ్‌జైన్, ప్రవీణ్‌జైన్, సంజీవ్ జైన్, విశాల్‌జైన్, ఆనంద్‌జైన్, మనోజ్ జైన్, గోపాల్‌జైన్, ఆకాష్‌జైన్, ఆశీష్‌జైన్, విపుల్‌జైన్, ప్రణయ్ జైన్, గౌరవ్‌జైన్, చైతన్‌జైన్, బిజ్జు పాట్ని, ఉష, పుష్ప, నీతా, లీనా, మీనా, అంజూ, మహిళలు, యువత, పిల్లలు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**బయ్యారం,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధా నంద యోగీశ్వరుల ఆశీస్సులతో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబో ధసేవా సమితి ఇందూ జ్ఞా నవేధిక జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఆదివారం మండలం లోని గౌరారంలో ఇంటింటా హిందూ ధర్మ ప్రచారం నిర్వహిం చారు. పూర్వం శ్రీకృష్ణాష్టమి 11రోజుల పాటు చేసేవారని చివరగా చవితి రోజున ఊరేగింపుతో ముగించేవారని ప్రబోధ సేవాసమితి సభ్యులు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణవేణి, రజిత, వంశీ, సుధాకర్, కృష్ణ, సుజాత, కాలయుక్తి, ఈశ్వర్, వీరస్వామి, సంయుక్త, లలిత, సుష్మ, నిరోష, వరుణ్, స్వరూప, తన్వికలు పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణి రద్దు

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

నేడు నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లాస్థాయి అధికారులందరూ ఆయా మండలాల్లో యూరియా పంపిణి కార్యక్రమంలో నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి నిర్వహించడం లేదన్నారు. ప్రజలు గమనించి ధరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

# శతాధిక వృద్ధురాలు మృతి

## భక్త మండలి అధ్యక్షులు గొ ట్టుపర్తి శివాజీ కి మాతృవియోగం

**కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి కి చెందిన శతాధిక వృద్ధురాలు గొట్టుపర్తి రంగమ్మ (101) శనివారం రాత్రి మృతి చెందారు.ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆమెకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,నాగభూషణరావు కుమారులు ఉన్నారు.

## విశ్వకర్మ జాతీయ పురస్కార్ అవార్డు అందుకున్న అంగడి ఆనంద్ కుమార్

భీమారం, ప్రభాత వార్త:




శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన విశ్వ పరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ వరల్డ్ రికార్డ్ సంయుక్త నిర్వహణలో విశ్వకర్మ జాతీయ పురస్కార్ అవార్డును భీమారం మండలం వెంకట్రావు పేట్ గ్రామానికి చెందిన జీర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ ఆదివారం హైదరాబాదులో అవార్డు అందుకున్నారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడెం లింగమూర్తి, అక్కినపల్లి భాస్కర చారి, విష్ణువర్, అద్దంకి నాగరాజు ఆశ్చర్య, రాజకుమార్ చారి అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి, సీనియర్ యూత్ కాంగ్రెస్ యువ నాయకుడు బొమ్మన ప్రశాంత్, బోలోజి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గణపతి అవార్డులను అందజేసిన ఎస్సై రమేష్

ఓదెల,ప్రభాతవార్త:



సదాశయా ఫౌండేషన్ ,పొత్కపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రీన్ గణపతి అవార్డ్స్ కార్యక్రమం వివిధ గ్రామాల పోలీస్ అధికారుల, ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గ్రీన్ గణపతి అవార్డ్స్ లను మండలంలోని 22 గ్రామాలకు అవార్డ్స్ అందజేశారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి పాల్గొన్నారు ఎస్సై రమేష్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల మాటలు వింటూ సమాజ హితమైన కార్యక్రమాలలో పాల్గొని యువత భక్తి భావన కలిగి ఉండాలని అన్నారు ఈ సందర్భంగా అవార్డును మండలంలోని 22 గ్రామాల గణపతి మండపాల ఇన్చార్జిలకు అవార్డ్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి కొండ్ర వేణు క్యాతం మల్లేశం మెరుగు సారంగం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు. అల్లం సతీష్ మేర్గు నాగరాజు బైరి సాయినాథ్ క్యాతం విజయసారథి శాతల్ల కుమారు ధాత రాకేష్ తదితరులు పాల్గొన్నారు వీరిని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అభినందించారు

## కరాటే పోటీల్లో విక్టరీ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ జరిగిన 29వ జాతీయస్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పలుపతకాలు కైవసం చేసుకున్నారని విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు, మాస్టర్ ఒరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా పథకాలు సాధించిన వారిలో అండర్ 14సంవత్సరాల బాలికల విభాగంలో మాట్ల జెస్సిక, అండర్ 8సంవత్సరాల బాలికల విభాగంలో చెన్నోజు అక్షయ, అండర్ 8సంవత్సరాల బాలుర విభాగంలో బండ శ్రీరామ్, మహేశ్వరం అశ్విత్‌చంద్ బంగారు పథకాలు గెలుపొందగా, అండర్ 14సంవత్సరాల బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఒరుగంటి అక్షిత్ మణివర్ధన్, 12 సంవత్సరాల బాలుర విభాగంలో ఒరుగంటి నిక్షిత్ మణివర్ధన్, మట్ల సామ్యేల్ జాన్, సిల్వర్ మెడల్స్ గెలుపొందగా, బాలికల కలర్ బెల్ట్స్ విభాగంలో హృతిక, ఆంధ్రగుండా వర్షిని, బండ అవంతికలు కాంస్య పథకాలు గెలుపొందారని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ షోటో కం కరాటే అకాడమీఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్, సీనియర్ మాస్టర్లు సదాశివుడు, బాబురావు, సురేష్, గిద్దలూరు శ్రీనివాస్ అభినందించారు.

## సప్తమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



భాద్రపద మాసం శుక్లపక్షం సప్తమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోద్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజాసాగర్, పెద్ది శ్రీనివాస్, మల్లారెడ్డి, కోటగిరి శ్రీనివాస్, రాజేష్, దనూరి సాయి కృష్ణ, సత్యనారాయణ మాధవి, చెన్నూరి శ్రీధర్, అర్చకులు ప్రణయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం అభినందనీయం

గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ఉపాధ్యాయులుగా తమ విధినిర్వహణలో అంకితభావం ప్రదర్శించడం అభినందనీయమని స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి ఎండి కాసిం అన్నారు. వాకర్స్ అసోసియేషన్‌లో అధ్యక్షుడిగా, సభ్యులుగా కొనసాగుతున్న ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా, మండలస్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న నేపథ్యంలో వారిని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్న డాక్టర్ వాంకుడోతు గోపీనాథ్, మండల స్థాయిలో పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు భూక్య బాలునాయక్, ముయ్యబోయిన వెంకన్నలను పూలదండలతో, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడైన జర్నలిస్టు బానోతు లక్ష్మణ్‌నాయక్ గిరిజన జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను కూడా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పెనక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్‌లతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గూడూరుకు చెందిన శీలం పద్మ ఇటీవల మృతి చెందగా శ్రీలక్ష్మీనారాయణస్వామి పొదుపు సంఘం నుండి రూ.10వేలు ఆర్థికసాయమందించారు. పొదుపు సంఘం సభ్యులుగా ఉండి మృతిచెందిన వారికి అంత్యక్రియల వ్యయం కింద ఆర్థికసాయమందించే ఆనవాయితిని కొనసాగిస్తున్న క్రమంలో ఆదివారం పొదుపుసంఘం సమావేశం సందర్భంగా మృతురాలి కుమారుడు ఉమేష్‌కు ఈ మొత్తాన్ని అందజేసినట్లు సంఘం ఉపాధ్యక్ష, కార్యదర్శులు చెన్నబోయిన ఉప్పలయ్య, కన్నబోయిన వెంకన్నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ముక్కవరం సత్యనారాయణ, దోని యాదగిరితో పాటు సభ్యులు సంపత్‌కుమార్, చంద్రమౌళి పాల్గొన్నారు.

## మృతిచెందిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలి

గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

యూరియా కొరకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని దుబ్బగూడెం గ్రామ రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్ చేశారు. మృతి చెందిన ఇద్దరు రైతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా అందక నానా ఇబ్బందులు పడుతున్నారని, పంటలు సరైన దిగుబడి వచ్చే పరిస్థితులు లేవని మనస్తాపానికి గురవుతున్నారని అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతులకు సరిపడా యూరియా అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉపేందర్ డిమాండ్ చేశారు.

# మెట్‌పల్లి వార్త



## నిరుపేద అమ్మాయి వివాహానికి ఎమ్మెల్యే సంజయ్ చేయూత

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన యువతి సానియా బేగం వివాహ ఖర్చుల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రూ.10,000/ ఆర్థిక సహాయం ప్రకటించగా..బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందచేశారు.ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ..ఎమ్మెల్యే సంజయ్‌కు ప్రజల కష్టాలను విని స్పందించడం, అవస రమైన చోట సహాయం చేయడం లక్ష్యమని, సేవకు మారుపేరు ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.ప్రజా నాయకుడు అంటే కేవలం పదవిలో కూర్చోవడం కాదు,ప్రజల సంతోషం కోసం కృషి చేయడం, వారి ఇబ్బందుల్లో తోడుగా నిలవడం అన్నది డా. కల్వకుంట్ల సంజయ్ ఆచరణలో చూపిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యుల్లా భావిస్తూ ఎప్పుడూ అందరికీ అండగా ఉంటున్న సంజయ్ సేవా హృదయం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,మొరపు తేజ, ఆకుల ప్రవీణ్,జావిద్,జియా,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సేవాపక్ష మండల కార్యశాల

మెట్ పల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఆదివారం సేవాపక్ష కార్యాశాలని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు చేయవలసిన కార్యక్రమాల్ని దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో కార్యక్రమ మండల కన్వీనర్ చిలువేరి మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శులు జంగిటి శ్రీధర్, మేడిచెల్మెల రవి,జిల్లా నాయకులు పిసు రాజేందర్,ఇల్లెందుల శ్రీనివాస్,బత్తిని శంకర్ గౌడ్,బోగ గంగాధర్, ఏలేటి శ్రీనివాస్,గంట రాజేశ్వర్, దేవేందర్,మహేష్,పులి సంజీవ్, నరసిం హారెడ్డి,కుంట సాయి రెడ్డి,కాటిపెల్లి సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్య.. చిల్లర రాజకీయాలు మానుకోవాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న రాజయ్య ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోకపోతే నీకు రాజకీయ సమాధి తప్పదంటూ జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడియం శ్రీహరిపై రాజయ్య చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. పదేళ్ల అధికారంలో ఉన్న రాజయ్య నియోజకవర్గ అభివృద్ధిని మరిచి, పదవుల పేరుతో నాయకుల సొమ్మును, కమిషన్ల పేరుతో ప్రజల సొమ్మును దోచుకున్న నువ్వు ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నావా రాజయ్య అంటూ అయనపై ధ్వజమెత్తారు.

# హలో మాదిగ చలో సిరిసిల్ల పోస్టర్ ఆవిష్కరణ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

మాదిగల ఆధ్వర్యంలో హలో మాదిగ చలో సిరిసిల్ల ఆత్మీయ సన్మాన మహోత్సవ సభ ను విజయవంతం చేయాలని జిల్లా ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16న తలపెట్టిన ఆత్మీయ సన్మాన పోస్టర్ ను ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యేల తో సహా ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఐక్యతను ప్రదర్శించి సభను విజయవంతం చేయాలని కోరారు. మాదిగ సమాజ ఐక్యతకు ఈ సమ్మేళనం మైలురాయిగా నిలుస్తుంది, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలతో కూడిన కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా ఐక్యవేదిక నాయకులు కత్తెర దేవదాస్, అంకణి భాను, లక్ష్మీ నారాయణ, వెంకట రాములు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి, నాయకులు శనిగరం నరేష్ వర్మ, ఇరిగి సందీప్, గ్యార శంకర్, స్వామి ఉదయ్ సాగర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.




## మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా వెంకటేశం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ముచ్చర్ల గ్రామానికి చెందిన చింత వెంకటేశం ఎన్నికయ్యారు. ఆదివారము మండల మెడికల్ అసోసియేషన్ సభ్యులు మండల పరిధిలోని నర్మాల అతిథి గృహం ఆవరణలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శరవేణి సంజీవ్, కోశాధికారిగా కోటగిరి రాజేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మండల మెడికల్ అసోసియేషన్ కు చెందిన పలువురు సభ్యులు ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నిక

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించబడ్డాయి.యువజన సంఘాల మండల అధ్యక్షులు అమర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగా నాగసముద్రాల బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులుగా మామిడి సంజీవ్, కూనబోయిన బాలరాజు, కోహెడ భాస్కర్,కొండ్ల వెంకట్ రెడ్డిలను ఎన్నుకున్నారు.సభ్యులుగా అన్ని యువజన సంఘాల సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా ఐక్యతతో అందరి ఏకాభిప్రాయంతో ఎన్నికలకు సహకరిస్తున్న గ్రామంలో అన్ని యువజన సంఘాల సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా గ్రామస్థులు,యువజన సంఘాల సహాయ సహకారాలతో రాబోయే దేవి నవరాత్రోత్సవాలు



అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల కమిటీ సభ్యులతో పాటు,అన్ని యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కరాటేలో వాణినికేతన్ విద్యార్థుల ప్రతిభ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాల విద్యార్థులు కరాటే లో ప్రతిభ కనబరిచారు.కరీంనగర్ లో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ 2025 లో పలువురు విద్యార్థులు పథకాలు సాధించారు.ఏనుగుల సుశాంత్ బంగారు పథకం సాధించగా,చెలిమిల రక్షిత, చొప్పరి విగ్నేశ్వర్,సావన పెల్లి ప్రహల్యలు వెండి పథకం సాధించారు.చొప్పరి హర్షిత, నల్గొండ అక్షర,చొప్పరి శ్రీజై లు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.కుమిటే విభాగంలో విగ్నేశ్వర్ వెండి పథకం అందుకున్నాడు.కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు



పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీ నిధి, కరాటే మాస్టర్ శరత్ లతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## కరాటేలో వాణినికేతన్ విద్యార్థుల ప్రతిభ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాల విద్యార్థులు కరాటే లో ప్రతిభ కనబరిచారు.కరీంనగర్ లో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ 2025 లో పలువురు విద్యార్థులు పథకాలు సాధించారు.ఏనుగుల సుశాంత్ బంగారు పథకం సాధించగా,చెలిమిల రక్షిత, చొప్పరి విగ్నేశ్వర్,సావన పెల్లి ప్రహల్యలు వెండి పథకం సాధించారు.చొప్పరి హర్షిత, నల్గొండ అక్షర,చొప్పరి శ్రీజై లు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.కుమిటే విభాగంలో విగ్నేశ్వర్ వెండి పథకం అందుకున్నాడు.కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీ నిధి, కరాటే మాస్టర్ శరత్ లతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మృతుల కుంటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపిపి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన సొల్లు కరుణాకర్ తండ్రి సొల్లు బాలయ్య,సోమారంపేట గ్రామానికి చెందిన నర్సింగోజు శ్రీనివాస్ తండ్రి రామస్వామి, గొల్లపెల్లి గ్రామానికి చెందిన సూరు బీరయ్య తండ్రి మల్లయ్య మృతి చెందగా వారి కుటుంబాలను మండల మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడ్ల కనకరాజు,భాగ్యరెడ్డి,లవ రెడ్డి,సొల్లు ప్రశాంత్,సొల్లు కిష్టస్వామీ,బత్తిని లక్ష్మణ్,చంద్రమోళి,నర్సయ్య పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సన్మానం

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

:భువనగిరి శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ క్రీడాకారులు గోనూరు శ్రీనివాస్, గజ్జి ఐలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గోనూరు శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సివిల్ సర్వీస్ పోటీలలో పాల్గొని డిస్కస్ త్రో లో బంగారు పతకం సాధించడం, గజ్జి ఐలయ్య మోడల్ స్కూల్ లోతసీనియర్ క్రీడాకారులు బోదాసు పాండురంగం, ఎండి యూసుఫ్,వినోద్, జెగిని నవీన్ పాల్గొన్నారు.

## ఉపాధి ఆధునీకరణకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

బెల్లంకొండ వెంకటేశ్వర్లు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

రామన్నపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 5 లక్షల కుటుంబాల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత వృత్తిలో ఉపాధి ఆధునికరణకు 5 వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మూడవ మహా సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తరతరాల నుండి కల్లుగీత వృత్తి చేస్తూ ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్నా కానీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అతి ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ప్రమాదాలు నివారించుటకు సేఫ్టీ కిట్లు అందించాలని కోరారు.స్వయం ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు.ప్రభుత్వ లిక్కర్ పాలసీ వలన రోజు రోజుకి వృత్తి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం లిక్కర్, బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారిస్తూ గీత కార్మికుల వృత్తిని, ఉపాధిని దెబ్బతీస్తుందని తెలిపారు.ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమిని కేటాయిస్తూ, కల్లు అమ్మకాల కోసం మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను త్వరగా ప్రారంభించి యువతి, యువకులకు, కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాలని, కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి మోటార్ బైక్ లు ఇవ్వాలని, కల్లుగీత వృత్తిదారులకు గీతన్న బంధు పేరుతో 10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఐదు వేలకు పెంచాలని, మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని, అర్హులైన వారందరికీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాని బోల్ల గాని జయరాములు మాట్లాడుతూ సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ,బెల్టు షాపులను నిరోధించాలని, సొసైటీలో కమిటీ భవనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియోను తక్షణమే విడుదల చేయాలన్నారు, కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, కుటీర పరిశ్రమకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈమహాసభలో రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య, గాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బావుండ్లపల్లి బాలరాజు ,జిల్లా నాయకులుఎర్ర రవీందర్, కూనురు మల్లేశం, ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి, మండల నాయకులు మునుకుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేందర్ తూర్పునూరు శ్రీనివాస్, బైరు రామకృష్ణ, ఆకిటి శ్రీను, పబ్బతి జాంగిర్, గంగదేవి అంజయ్య, పబ్బతి అంజనేయులు, కొమ్మగోని అశోక్ గౌడ్, పలసం కనకయ్య, ఎర్ర కాటమయ్య, తాటిపాముల నవీన్, అంతటి దశరథ ,లగ్గొని యాదయ్య, ఎర్ర వెంకటేశం, బైరు శంకరయ్య, పందుల శ్రీను, తాటిపాముల లింగయ్య, గంగాదేవి జమ్మయ్య, గంగాదేవి అంజయ్య, గంగాపురం కాటమయ్య, బొడిగె ఆంజనేయులు , గుండాల యాదయ్య ,తాళ్లపల్లి దుర్గయ్య ,కంభంపాటి శ్రీకాంత్, కప్పల రాజయ్య, కొన్ని అశోకు, పలసం కిష్టయ్య, కొన్ని అంజయ్య, గడ్డమీది సత్తయ్య,నాతి రమేష్తదితరులు పాల్గొన్నారు



# నాలుగు దశాబ్దాలుగా మానవ సేవే మాధవ సేవగా రోటరీ క్లబ్ సేవలు

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ .అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావిస్తా... రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత 40ఏండ్లుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తువస్తుంది.రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం ఆదర్శనీయం.. నివారించే అందత్వం ప్రపంచంలో సగం భారత దేశం లో ఉంది.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి శస్త్ర చికిత్స కోసం మైక్రో శస్త్ర చికిత్స మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది,కంటి వైద్యులు కూడా ఉన్నారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలి..రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాయికల్ జగిత్యాల లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం...ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ ,రోటరీ క్లబ్ సభ్యులు చారి,కొత్త ప్రతాప్,సిరిసిల్ల శ్రీనివాస్,,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, డా.వెంకటేశ్వర్ ,డా.ధీరజ్,డా.విజయ్,కరవత్తుల భూమన్న, ఎన్నాకులఅశోక్,మాజీ వైస్ ఎంపీపీ సురేందర్,కోలగని సత్యం,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,పాలోజి సత్యం,శేఖర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ లోపంతో కనుమరుగవుతున్న గుట్టలు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**





మట్టి అక్రమ రవాణా కు అడ్డూ అదుపూ లేకుండా పోయింది మట్టి కోసం గుట్టలను మాయం చేస్తూ అక్రమ తవ్వకాలతో లక్షల్లో దండుకుంటున్నారు జగిత్యాల మండలం రూరల్ అనంతారం గుట్టకు అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ వేల రూపాయల విలువైన మట్టి రవాణా చేస్తూ ఒక ట్రిప్పుకు 500ల నుంచి రూ.700 వరకు వసూలు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు అధికారుల పర్యవేక్షణ లోపంతో మట్టి అక్రమ రవాణా దారులకు వారి ఆగడాలకు అంతులేకుండా పోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.లక్షల విలువైన మట్టిని తరలిస్తున్నారు అధికారులు మాత్రం తమకు ఫిర్యాదు అందలేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు కొన్ని రోజులుగా జగిత్యాల రూరల్ గ్రామాలలో మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగు తున్న ఏ స్థాయిలోనూ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుండడంతో మట్టి రవాణా వ్యాపారం వైపు ఇటీవల చాలా మంది మక్కువ చూపుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో గుట్టలు కనుమరుగ అవ్వక ముందే తగిన చర్యలు చేపట్టి అక్రమ గుట్ట తవ్వకాలు మట్టి రవాణాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు

# 16వ రోజుకు చేరిన అష్టాదశ పురాణ మహా యజ్ఞం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్న అష్టాదశ పురాణ మహా యజ్ఞం ఆదివారం 16 వ రోజుకు చేరింది.ఉదయం ప్రతి ఆదివారం జరిగే సత్సంగం, లలితా సహస్ర నామ పారాయణం, విష్ణు సహస్ర నామ శ్లోకాలు, భగవద్గిత శ్లోకాలు, హారతి అనంతరం, గరుడ పురాణం ప్రారంభమైంది. మంచిర్యాల వాస్తవ్యులు 200 సప్తాహ లు పూర్తి చేసుకున్న బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ ఆదివారం గరుడ పురాణం లోని వివిద గట్టాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాఖ్యాత పాం పట్టి రవీందర్ మాట్లాడుతూ, గరుడ పురాణం ప్రతి ఒక్కరు తప్పనిసరి వినాలని, ఈ గరుడ పురాణం వినడం వల్ల మోక్షం లభిస్తుందని, ఆచార్యులు గరుడ పురాణం లోని వివిధ ఘట్టాలను కండ్లకు కట్టినట్టుగా, హృదయాలకు హత్తు కునేలా వివరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం మాట్లాడుతూ, గరుడ పురాణంలో మానవ జీవితానికి సంబంధించిన అనేక విషయాలు ఉన్నాయని, జీవి పుట్టుక నుండి చనిపోయే వరకు చేసిన కర్మలను ఏ విధంగా అనుభవించాలో బుర్రా భాస్కర శర్మ చక్కగా వివరించారని, అన్నారు. గరుడ పురాణం వింటూ శ్రోతలు మై మరచి, లీనమై వినడం కనిపించిందని తవుటు రాంచంద్రం తెలిపారు.భక్తులు, మాతలతో గీతా భవనం ప్రాంగణం కిక్కిరిషి పోతుంది.ఈ నాటి కార్య క్రమం లో నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ,కార్యక్రమం సమన్వయకర్త, ప్రముఖ వ్యాక్యాత,వ్యాపార వేత్త,గీత భవన్ కార్యదర్శి,పాం పట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు.మాతలు, పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ఎంబిబిఎస్ సాధించిన
# నిరుపేద విద్యార్థిని అమన్ ఖానం
### 10 వేలు అందించిన సూరజ్ శివ శంకర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఆన్లైన్ తరగతుల ద్వారా ఉ న్నతమై నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియాలో 487 ర్యాంకు సాధించిన అమన్ ఖానం కు జగిత్యాల పట్టణం కు చెందిన బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత సూరజ్ శివ శంకర్ 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశాడు. సూరజ్ శివశంకర్ అదిలాబాద్ పట్టణము కు వెళ్లి అందజేశాడు. అమన్ ఖానం హైదరాబాద్ లోని అయాన్ ఇన్స్టిట్యూట్ మెడికల్ కళాశాల లో సీటు పొందినది అదిలాబాద్ పట్టణం బొక్కల గూడా కాలనీకి చెందిన యూసుఫ్ ఖాన్ ఇస్రాత్ ఖాన్ దంపతుల కూతురు అమన్ ఖానం టైర్ల దుకాణంలో మరమ్మతులు ఇతరత్రా పనులు నిర్వహిస్తాడు. డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఆన్లైన్ తరగతుల ద్వారా సన్నదమై తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చడం నాకు ఆనందంగా ఉందని పేర్కొన్నది నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఎంబిబిఎస్ చదువుతున్న అమన్ ఖానం ను అభినందించి కోర్సు పూర్తి అయిన తర్వాత డాక్టర్ వృత్తి చేపట్టి నిరుపేదలకు సేవ చేయాలని సామాజిక సేవకులు. సూరజ్ శివశంకర్ కోరారు.

# లెఫ్ట్ ఓవర్ పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

-దసరా సెలవులలో లెఫ్ట్ ఓవర్‌లో
మిగిలిన ఉపాధ్యాయ ప్రమోషన్‌లు ఇవ్వాలి
-టిజియుయస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



గత మాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు గెజిటెడ్ హెడ్ మాస్టర్ జి హెచ్ఎం,అన్ని సబ్జెక్ట్స్ స్కూల్ అసిస్టెంట్ ఎస్.ఏ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం పదోన్నతుల వల్ల దాదాపు అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరిందని, అయితే వివిధ కారణాల వల్ల జి హెచ్ఎం, ఎస్.ఏ,ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం లుగా కొందరు అనివార్య కారణాల వలన నాట్ విల్లింగ్ ఇచ్చినందున ఖాళీలు మిగిలిపోయాయని కాబట్టే ఈ దసరా సెలవులలో అట్టి ఖాళీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి, జి, యు, యస్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డుపైన విరిగిపడ్డ మర్రిచెట్టు

## -నిలిచిపోయిన బస్సు సౌకర్యం

**చందుర్తి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం సనుగుల గ్రామ శివారులోని దేవుని తాండకు వెళ్లే రహదారిలో పెద్దమ్మ ఆలయం వద్ద ఆదివారం విచిన ఈదురుగాలులకు మర్రి చెట్టు కొమ్మలు విరిగి రోడ్డుపై అడ్డంగా పడటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మర్రి చెట్టు కొమ్మలు రోడ్డుపైన పడడంతో దేవుని తాండకు ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డుపైన పడ్డ మర్రిచెట్టు కొమ్మలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బిసిలు ఏకం కావాలి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

బీసీల బావాజాలాన్ని గ్రామ గ్రామాన గడపగడపకు తీసుకువెళ్లమని రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ రాజ్యాధికార సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిరంజీవిలు హాజరై.. బీసీలను ఉద్దేశించి ప్రసంగించారు. గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇకనైనా మేల్కొని బీసీలు నష్టపోకుండా వారి హక్కులను సాధించే దిశగా పోరాటం చేయాలన్నారు.ఇప్పటికే బీసీలలో చైతన్యం నింపడం కోసం కోసం వివిధ పుస్తకాలు ఆర్టికల్స్ ను రాసినట్టు గుర్తు చేశారు.గతంలో హైదరాబాదులో తాజ్ కృష్ణ హోటల్లో బీసీలందరూ కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని.ప్రభుత్వానికి కులగణన చేయాల్సిందిగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చి కులగలను చేసిందన్నారు.




అదేవిధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు పోరాటం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో పొందు పరచాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఉరుమల్ల విశ్వం, ప్రసన్న హరికృష్ణ, బీసీ నాయకుడు సబ్బని వెంకట్, కరీంనగర్ జిల్లా బిసిఐఎఫ్ నాయకుడు ఇప్పనపెల్లి సాంబాన్, మాజీ జెడ్పీటీసీ చొప్పదండితో పాటు 1000 మంది బిసి మేధావులు పాల్గొన్నారు.

# స్వీజేసీలో ఫ్రెషర్స్ డే

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

తీగలగుట్టపల్లి రంగినేని గార్డెన్స్ ప్రాంగణంలో ఎస్వీజేసీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా గూడూరి శ్రీనివాసరావు (డిప్యూటీ కలెక్టర్ మంచిర్యాల్) పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలలోనే ఉన్నత లక్షాలని ఎంపిక చేసుకొని వాటిని సాదించడానికి నిరంతరం కృషిచేయాలన్నారు.అలాగే పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్నీ రంగాల్లో రాణించినపుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు జూనియర్లు, సీనియర్లు తేడా లేకుండా అందరూ కలిసి చేసిన వివిధ రకాల సాంస్కృతిక నృత్యాలు పాటలు నాటికలు అతిదులను అలరించాయి.విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభని సాంస్కృతిక వివిధ రకాల వేషధారణలు ,నాటికల రూపంలో ప్రదర్శించారు .ఈ సందర్భముగా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాదించిన విద్యార్థులకు




కళాశాల యాజమాన్యం జ్ఞాపికలతో సత్కరించడం జరిగిందని.కళాశాల కరెస్పాండెంట్ మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జీవితం అనేది ఒక అంతులేని ప్రయాణం అన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో మైలు రాళ్ళు దాటుతాం ఇది ఒక మరచిపోలేని మైలురాయిగా నిలవాలని కాంక్షిద్దాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ వరప్రసాద్, కె.రాంరెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ,వంగల సంతోష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోలర్ స్కేటింగ్ పోటీలను ప్రారంభించిన నరేందర్‌రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



క్రీడలతో విద్యార్థులకు ఎన్నో లాభాలు కలుగుతాయని ముఖ్యంగా వారికి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు "అల్ఫోర్స్" విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రోలెర్ స్కేటింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహాన్ని అందించి ముందంజలో నిలిపే ప్రయత్నం చేయాలని చెప్పారు. నేటి కాలంలో క్రీడల్లో పాల్గొనడమే కాకుండా అందులో విజయం సాధించడం ఒక గొప్ప విషయంగా మారిందన్నారు.రోలర్ స్కేటింగ్ చాలా క్రేజ్ ఉన్న క్రీడ అని అన్నారు.ముఖ్యంగా అగ్రదేశాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీలో ఈ క్రీడకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు.దేశంలో సైతం ఈ క్రీడను చాలా మంది ఎంపిక చేసుకున్నారని చెప్పారు. రూరల్ స్కేటింగ్ అద్భుతమైన క్రీడగా అభివర్ణిస్తూ వివిధ రకాల క్రీడలు రోలర్ స్కేటింగ్ లో ఉన్నాయని వాటన్నింటి పట్ల పట్టు సాధించిన వారికి తప్పనిసరిగా రోలర్ స్కేటింగ్ లో ఎటువంటి భయం లేకుండా విజయాలను చాలా సులభంగా సాధించగలుగుతారని అభిప్రాయపడ్డారు.ఈ పోటీలు రెండు రోజులపాటు కొనసాగుతాయన్నారు.సోమవారం బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# పారమితలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**




అలుగునూర్ లోని పారమిత స్కూల్లో విద్యార్థులంతా జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీకర్ హిందీ కవి కబీర్‌దాసు చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులంతా హిందీ భాష గొప్పతనాన్ని చాటి చెప్పేలా వివిధ నృత్యాలు, నాటికలు,పాటలు,ఉపన్యాసాలతో పలువురిని అలరించారు. హిందీ ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థులు రాసిన వ్యాసరచన పోటీలు,పోస్టర్ తయారీలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు విద్యార్థులకు హిందీ దివస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వి.యు.ఎం.ప్రసాద్, ప్రసూన,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్,హిందీ ఉపాధ్యాయుడు ఎం.డి.సాజిద్,తదితరులు పాల్గొన్నారు.


# అంగన్వాడీ 14 ఖాళీల భర్తీ ఇంకెన్నాళ్లు?

## ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

చిగురుమామిడి మండలం లో ఖాళీ గా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మొత్తంగా ఉన్న 14 ఖాళీల భర్తీ ఇంకెన్నాళ్ల అని మండల ప్రజలు సంబంధిత శాఖను ప్రశ్నిస్తున్నారు. ఖాళీలు చూస్తే చిగురుమామిడి ఆయా 01, రేకొండ ఆయాలు 02, ఉల్లంపల్లి ఆయా 01,ముల్కనూర్ ఆయా 01,లంబాడిపల్లి ఆయా 01, టీచర్ 01,సుందరగిరి ఆయా 01,కొండాపూర్ ఆయా 01,టీచర్ 01,రామంచ ఆయా 01,నవాబుపేట ఆయాలు 02,ముదిమాణిక్యం ఆయా 01 లు ఖాళీగా ఉన్నాయి. ఖాళీల్లో కొంతమంది రిటైర్మెంట్ కాగా, మరో కొంతమంది చనిపోయిన కారణంగా ఖాళీలు ఏర్పడ్డట్లు తెలిసింది. ఒక మండలంలో ఇన్ని ఖాళీలు ఏండ్లు గడుస్తున్నా అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడం బాధాకరం. ఆయాలు సదరు అంగన్వాడీ కేంద్రాల్లో లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని, పని బారం పెరుగుతుందని ప్రభాత వార్త ద్వారా గోడు వెళ్ళబోసుకుంటున్నారు. టీచర్లు లేని కేంద్రాల్లో ఇంచార్జి గా అదనపు బాధ్యతలు తీసుకోవాల్సి వస్తుందని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే అంగన్వాడీ ఖాళీలు భర్తీ చెయ్యాలని, కేంద్రాల్లో ఆయాలు లేకపోవడం వలన కేంద్రాలకు వచ్చే గర్భవతులు సైతం ఇబ్బందులు పడవలసి వస్తుందని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కరీంనగర్ వార్త



# పారమిత విద్యార్థులకు నేషనల్ స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు కు చెందిన 9వ తరగతి విద్యార్థులు కె.లక్షిత్, ఎ.వికాస్ తమ శాస్త్రీయ వినూత్న ఆవిష్కరణలకు నేషనల్ స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు2025 పొందారని ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ తెలిపారు.గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహుతో కలిసి సెప్టెంబర్ 12న హైదరాబాద్ సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎమ్‌బి)లోని పి.ఎం.భార్గవ ఆడిటోరియంలో డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ నిర్వహించిన వార్షిక అవార్డు కార్యక్రమంలో లక్షిత్,వికాస్ లకు10 వేల రూపాయల నగదు బహుమతి, ప్రసంసా పత్రాలు అందించి అవార్డులతో సత్కరించారని తెలిపారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు,డైరెక్టర్లు ప్రసూన,అనుకర్‌రావు, రష్మిత,వియుయం ప్రసాద్, వినోద్‌రావు, హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ,కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో ,నాగరాజు,ఉపాధ్యాయులు అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# కాచాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్దించాలి

## యుగంధర్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



కాచాపూర్ గ్రామానికి కరీంనగర్, హుజురాబాద్ ఆర్టీసీ డిపో ల నుండి బస్సు పునరుద్దించాలని ఏఐవైఫ్ రాష్ట్ర కార్యదర్శి బ్రాహ్మణ పెల్లి యుగంధర్ విద్యార్థులతో మహిళలతో ఆదివారం గ్రామ బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కాచాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం చాలా రోజుల క్రితం నుండి బస్సు నడుస్తుందని, గత 20 రోజుల క్రితం వర్షాల కారణంగా రోడ్డు బాగా లేదనే సాకుతో బస్సు నిలిపివేశారని దీనివల్ల పట్టణ, మండల కేంద్రానికి ఇత ర ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామం నుండి మోడల్ స్కూలుకు కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ట్రాన్స్పోర్ట్ మినిస్టర్, మంత్రి గా ఉన్న పొన్నం ప్రభాకర్ వెంటనే దీనిపై దృష్టి సారించి బస్సు వచ్చేటట్లు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళలు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన లోక్ అదాలత్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జాతీయ లోక్ అదాలత్ విజయ వంతంగా ముగిసిందని సిపి గౌస్ ఆలం పేర్కొన్నారు.ఈ మేరకు పూర్తి వివరాలతో ప్రకటన విడుదల చేశారు.లోక్ అదాలత్‌లో మొత్తం 3130 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు.పరిష్కారమైన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న 568 కేసులతో పాటు, 210 ఈ పెట్టి కేసులు, 2149 డ్రంక్ అండ్ డ్రైవ్, మోటార్‌వెహికల్ చట్ట ఉల్లంఘన కేసులను పరిష్కరించారు.సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితుల ఖాతాల్లో నిలిపివేసిన రూ. 25,79,883 నగదును 103 కేసుల ద్వారా బాధితులకు కోర్టుల సమక్షంలో తిరిగి ఇప్పించడం జరిగిందని కమిషనర్ వివరించారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణలో సహకరించిన న్యాయమూర్తులకు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు,న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి,సిపి కృతజ్ఞతలు తెలిపారు.

## చెల్పూర్ గౌడ యువజన సంఘం కార్యవర్గం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ గౌడ యువజన సంఘ కార్యవర్గం ఆదివారం ఏర్పాటయిందని గౌడ సంఘ నాయకులు ఢిల్లీ రమేష్, నగునూరి అనిల్ తెలిపారు. అధ్యక్షుడిగా పంజాల గణేష్, ఉపాధ్యక్షుడిగా మోడెమ్ శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా పంజాల అరవింద్, కోశాధికారిగా పంజాల శివ కుమార్ ఎన్నికయ్యారని వారు అన్నారు.

**-- పెద్ద పాపయ్యపల్లి రజక సంఘం కార్యవర్గం ఏర్పాటు....**

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామ రజక సంఘం కార్యవర్గం ఆదివారం ఏర్పాటు అయిందని రజక సంఘం జిల్లా నాయకులు కొలిపాక సారయ్య తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఉప్పు రాజయ్య, గౌరవ సలహాదారుగా కొలిపాక మొగిళి, అధ్యక్షులుగా ముప్పు కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కొలిపాక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కే. లింగయ్య, సహాయ కార్యదర్శిగా అరవింద్, కోశాధికారిగా రాజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాయిరాం, ప్రచార కార్యదర్శిగా అనిల్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు.



## కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీలలో గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కరాటే పోటీలలో అండర్ - 12 లో ఎస్కే షాదుల్ల బాబా సిల్వర్ మెడల్, అండర్ - 13 లో సిహెచ్ సాయి చరణ్ గోల్డ్ మెడల్, అండర్ - 9 లో ఎండి. అబ్దుల్ అమాన్ సిల్వర్ మెడల్, అండర్ - 9 అమ్మాయిల విభాగంలో ఎండి. తస్లీమ్ సిల్వర్ మెడల్, అండర్ - 14 లో జున్ను కావ్య, ఓ. సన్నిహిత లు బ్రాంచ్ మెడల్స్, అండర్ - 14 లో గౌసియా ఫాతిమా గోల్డ్ మెడల్, అండర్ - 7లో పి. వేదాంశీ గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. కాగా బహుమతులు సాధించిన విద్యార్థులను టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి మాజీ అధ్యక్షులు ఖాలీద్ హుస్సేన్ లు అభినందించారు.



## నాగుల సత్యంగౌడ్ కు జాతీయ స్థాయి పురస్కారం ప్రధానం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు నాగుల సత్యం గౌడ్ కు తెలుగు ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సంస్థలు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. హుస్నాబాద్ లో ఆదివారం జరిగిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం - 2025లో సత్యం గౌడ్ సంస్థ అధిపతులు పురస్కారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక, ఆధ్యాత్మిక సేవలు, రచనలు, మానవత విలువలు పెంపొందించే దిశగా బోధనలు, సెమినార్లు ఇస్తుండడం పట్ల వారికి జాతీయ స్థాయి పురస్కారం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి, బ్రహ్మశ్రీ డాక్టర్ కాళీ జగన్నాథం, చేల్లేటి కృష్ణమాచార్యులు, జగన్నాథం, మాజీ కౌన్సిలర్ జ్యోతి, కడెం లింగయ్య, విశ్వ కళ విరాట్ బ్రహ్మశ్రీ వంగల శాంతి కృష్ణ, ఆచార్యులు, కళ రత్న, బ్రహ్మశ్రీ పోలోజ్ రాజ్ కుమార్, పాడిశెట్టి విష్ణువర్ధనాచార్యులు, గురూజీ వీరధర్మరాజు స్వామి, చింతగుట్ట పీఠాధిపతి పాడిశెట్టి విష్ణువర్ధన్ ఆచార్యులు శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఘన్ముకుల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన ఎస్జిఎఫ్ మండల స్థాయి పోటీలలో పాల్గొని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా నిలిచి, 30 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు షాబీర్ పాషా, ఉపాధ్యాయులు అభినందించారు.






## గిరిజన జాతిని రాజ్యాధికార దిశగా తీసుకెళ్లాలి

**- ఘనంగా సేవాలాల్‌సేన ఆవిర్భావ దశాబ్ధి వేడుకలు**

**- రాష్ట్ర అధ్యక్షులు ఆముగోత్ రాంబాబునాయక్**

జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

జనగామలో సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఆదివారం ఘనంగా ఎస్ఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు, గిరిజన పెద్దలు పాల్గొన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆముగోత్ రాంబాబునాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ఉద్యమం కేవలం



సాంస్కృతిక పరిరక్షణకే పరిమితం కాదన్నారు. జాతిని రాజ్యాధికార దిశగా తీసుకువెళ్లడం, సామాజిక-రాజకీయ-ఆర్థిక రంగాల్లో పునర్నిర్మాణం చేయడం మా ప్రధాన ధ్యేయం" అన్నారు. ముఖ్యఅతిథి, జాతీయ అధ్యక్షుడు చినబాబు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేనను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తాం అన్నారు. ప్రతీ రాష్ట్రంలో సేన బలమైన నిర్మాణం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. హైకోర్టు సీనియర్ అడ్వకేట్ జోగురాంనాయక్ మాట్లాడుతూ బంజారా - సుగాలి - లంబాడీలకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించబడ్డాయని తెలిపారు. కానీ కొందరు రాజకీయ నాయకులు అవగాహన లేకుండా తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మన సమాజంలో చట్టాలపై అవగాహన పెంపు అత్యవసరం" అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్ నాయక్, రైతు సేన జిల్లా అధ్యక్షులు మూడవత్ రాజునాయక్, మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ఎల్‌హెచ్‌పిఎస్ సీనియర్ నాయకులు భాను, బిక్షపతినాయక్, జూమ్లాన్ నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో విక్టరీ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ జరిగిన 29వ జాతీయస్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పలుపథకాలు కైవసం చేసుకున్నారని విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు, మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా పథకాలు సాధించిన వారిలో అండర్ 14సంవత్సరాల బాలికల విభాగంలో మాట్ల జెస్సిక, అండర్ 8సంవత్సరాల బాలికల విభాగంలో చెన్నోజు అక్షయ, అండర్ 8సంవత్సరాల బాలుర విభాగంలో బండ శ్రీరామ్, మహేశ్వరం అశ్విత్‌చంద్ బంగారు పథకాలు గెలుపొందగా, అండర్ 14సంవత్సరాల బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఓరుగంటి అక్షిత్ మణివర్ధన్, 12 సంవత్సరాల బాలుర విభాగంలో ఓరుగంటి నిక్షిత్ మణివర్ధన్, మట్ల సామ్యేల్ జాన్, సిల్వర్ మెడల్స్ గెలుపొందగా, బాలికల కలర్ బెల్ట్స్ విభాగంలో హృతిక, ఆంధ్రగుండా వర్షిని, బండ అవంతికలు కాంస్య పథకాలు గెలుపొందారని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ ఫోటో కం కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్, సీనియర్ మాస్టర్లు సదాశివుడు, బాబురావు, సురేష్, గిద్దలూరు శ్రీనివాస్ తదితరులు అభినందించారు.






## అభివృద్ధిని జీర్ణించుకోలేక కోరుకంటి సత్యదూరమైన మాటలు

**యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

రామగుండంలో అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు.ఆదివారం 8వకాలనీ ప్రెస్ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.గత 21 నెలల్లో రామగుండం నియోజక వర్గంలో సుమారు 900 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. 800 మెగావాట్ల పవర్‌ప్లాంట్ తిరిగి నిర్మించి ఈప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌పై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అనుచితవ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. రామగుండం కార్పొరేషన్‌లో అధికారులు అక్రమనిర్మాణాలను కూల్చివేస్తున్నారని అన్నారు. న్యూ మారేడుపాకలో 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.పారిశ్రామిక ప్రాంతానికి పునర్వైభవం తీసుకువచ్చి అభివృద్ధిపథంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యేను రాజకీయభవిష్యత్తు ఉండదనే అభద్రత భావంతో చందర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని



చూస్తున్నాడని అన్నారు.మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దుద్దిళ్ల కుటుంబాన్ని తిట్టడమే ఒక ఎజెండాలాగా పెట్టుకొని మాట్లాడుతున్నారన్నారు.శ్రీపాద ఎల్లంపల్లి నిర్మాణం చేసింది కాంగ్రెస్ పార్టీ అని,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని,కాళేశ్వరం నీళ్లు పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరానికి,ఒక గుంట భూమి కి సాగునీరు ఇవ్వలేదని,కానీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అవగాహన లేకుండా మాట్లాడడం అతని అవివేకానికి నిదర్శనమని అన్నారు.మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు కాంగ్రెస్ పార్టీపై,మంత్రి, ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు మానుకొని అభివృద్ధికి సంబంధించిన సూచనలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి తిరుపతిరెడ్డి,మోతుకూరి అవినాష్, సారయ్య నాయక్,గోసుకుల సతీష్, కర్ర నవీన్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంగం మండల మహిళా అధ్యక్షురాలిగా ఇమ్మడి జ్యోతి

**కాల్వశ్రీరాంపూర్.ప్రభాతవార్త:**



ఆర్యవైశ్య సంఘం మండల మహిళ అధ్యక్షురాలిగా ఇమ్మడి జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలుమాచు ప్రభాకర్ తెలిపారు.మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈసమావేశంలో మండల మహిళా అధ్యక్షురాలిగా ఇమ్మడి జ్యోతి,ప్రధాన కార్యదర్శిగా యాంసాని జయ, కార్యవర్గ సభ్యులుగా తంగళ్ళపెల్లి వనజ, గుల్బం శారద,గుల్భం మంజుల,కోలేటి జ్యోతి,దేశి సుజాత,గుల్బం లత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు మాదిగ శక్తి సంస్థ కృషి

**మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



మాదిగలు ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడానికి మాదిగ శక్తి సంస్థ కృషి చేస్తుందని వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ అన్నారు.భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం చిన్న తూండ్ల గ్రామానికి చెందిన పులిగంటి మల్లేష్‌ను మాదిగశక్తి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని మల్లేష్ కు అందజేశారు.అనంతరం మాట్లాటడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మన్యవార్ కాన్షీరాంల ఆశయాల సాధనకు మాదిగశక్తి పక్షాన నిరంతరం కృషి చేయాలని మల్లేష్‌కు సూచించారు.తనపై నమ్మకంతో నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు సురేందర్ సన్నీకి,సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి రవికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజయవంతంగా 26 వ సారి రక్తదానం

**జూలపల్లి,ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి కి కిడ్నీ సంబంధిత వ్యాధి తో కరీంనగర్ లోని ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చగా వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని చెప్పడంతో జూలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గంగిపెల్లి విద్యాసాగర్ ఆదివారం రోజున కరీంనగర్ లోని బ్లడ్ బ్యాంక్ లో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.దీనితో విద్యాసాగర్ తన 26 వ రక్తదానాన్ని పూర్తి చేసుకున్నారు.చిన్న వయసులో 26 సార్లు రక్తదానం చేసి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యాసాగర్ ని పలువురు అభినందించారు.



## ఓదెల కవికి విశ్వకర్మ జాతీయ పురస్కారం

**ఓదెల, ప్రభాతవార్త:**



శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ సాహితి సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం 2025 విశ్వకర్మ జాతీయ పురస్కార ల సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్టమైన కృషి చేసినందుకు సెప్టెంబర్ 14 ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో బ్రహ్మశ్రీ పోలోజు కార్యక్రమ చైర్మన్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్లో జరిగిన పురస్కారాల్ల ప్రధానోత్సవ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారులు బ్రాహ్మండ్ల పల్లి రవీంద్ర చారి ని గిన్నిస్ వరల్డ్ గ్రహీత బతుకమ్మ తల్లి గ్రంథకర్త డాక్టర్ వంగల శాంతి కృష్ణ చేతుల మీద పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీర ధర్మేంద్రస్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని రంగాలకు చెందిన కళాకారులు 200 పైగా పురస్కారాలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో అద్దంకి నాగరాజు ,పోలిశెట్టి విష్ణువర్ధన్, బాణాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో భారీ ఊరేగింపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండగ వేడుకలను గోదావరిఖనిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ నురాని మదర్సా నుంచి తన్‌జీమ్ అహెలే సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గాంధీనగర్, కళ్యాణ్‌నగర్, రీగల్ షూ మార్ట్ మీదుగా చౌరస్తా వరకు ఊరేగింపు కొనసాగించారు. ఈ సందర్భంగా మోలాన మహ్మద్ నసీర్, తన్‌జీమ్ ప్రధాన కార్యదర్శి షేక్ హాజి అలీ, తన్‌జీమ్ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త మార్గదర్శనం ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో తన్‌జీమ్ ఉపాధ్యక్షులు, న్యాయవాది ఉమర్, సయ్యద్ హబీబ్, గులాం సాబ్రి, సంయుక్త కార్యదర్శులు గౌస్ బేగ్, కలీం సాబ్రి, నాయకులు నాజీమోద్దీన్, వివిధ మసీదు కమిటీల అధ్యక్షులు షేక్ అలీ, రియాజ్ బేగ్, ముబీన్, సయ్యద్ జానీ, ఖాసీం, లియాఖత్ అలీబేగ్, మీర్ జాకీర్, హుస్సేన్ బాజీ, జానీ ఆర్ట్స్, హుస్సేన్ చిస్తి, సర్వర్ హుస్సేన్, మోలానా బద్రోద్దీన్, మోలానా హబీబుల్ రహమాన్, మోలానా అక్బర్, గౌస్, అస్లాం, ఫుర్‌ఖాన్, అజ్మత్ బేగ్, సర్దార్, ఆగ్ర తాజ్, మీర్ ఫయాజ్, మొయిన్, ఖాజా హుస్సేన్, ఖాజా గయాసోద్దీన్, మహ్మద్ అఫ్రిద్ చిస్తి, అన్వర్, నిషాంత్, నాజీమ్ పాల్గొన్నారు.

## రైతన్న గోసకు రేవంత్ సర్కారే కారణం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల సురేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



తెలంగాణలో యూరియా కొరతతో రైతన్న పడుతున్న గోసకు రేవంత్ సర్కారే కారణమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దపల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాటడారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కోరినట్లు 6.12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంపించినట్లు తెలిపారు.ఇప్పటికే రాష్ట్రం వద్ద 1.76 లక్షల యూరియా నిల్వలు ఉన్నాయని,అయినప్పటికీ యూరియా కొరత ఎందుకు ఏర్పడిరదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రైతులకు యూరియానే సరిగ్గా సరఫరా చేయలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం ఇక ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తుందన్నారు.గతంలో బిఆర్ఎస్ సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని, రైతును గోస పెట్టిన ఇరుపార్టీలకు తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని హెచ్చరించారు.ఇప్పటికైన ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అసదుద్దీన్ ఒవైసిని కలిసిన ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఎంపీ అసదుద్దీన్ ఒవైసిని ఎంఐఎం పెద్దపల్లి టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇమ్రాన్ నేతృత్వంలో పెద్దపల్లి ఎంఐఎం నాయకులు ఎంఐఎం హెడ్ క్వార్టర్స్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం పార్టీ వ్యూహంపై చర్చించారు.పెద్దపల్లిలో యువతను చైతన్యపరచడం,ప్రజల సంక్షేమం కోసం ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇమ్రాన్ అలీ పని తీరును ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ అభినందించారు.

## రూ.లక్ష ఆర్థిక సహాయం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 ఏరియా అద్దె వాహనాల యాజమానుల సంఘం అధ్యక్షులు తోట సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం తోట సమ్మయ్య పెద్ద కర్మ జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు రూ.లక్ష చెక్‌ను ఆర్థిక సహాయంగా అందజేశారు. ముందుగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దెబ్బేట మల్లేష్, తోడేటి సదానందం, మారపెల్లి నవీన్, గొనె కుమారస్వామి, ఏలువాక సతీష్, కోయడ శంకర్, సుందిళ్ల నాగరాజు, వడ్లకొండ రాజు, గాదవీన రమేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## బంజరు పల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా కొండేర



**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి సూచనల మేరకుములుగు మండల బంజరుపల్లి గ్రామం నందు మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం కోసం సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని విచ్చేసి ములుగు మండల బంజరుపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ, నియామక పత్రాలను అందజేశారు. అధ్యక్షురాలు గా కొండె రఉపాధ్యక్షురాలు గా కోడిపుంజుల అన్నపూర్ణప్రధాన కార్యదర్శి గా గంగుల అంజలి కోశాధికారి గా పిట్టల లఅధికార ప్రతినిధి గా భీమగాని శ్రీలత కార్యదర్శి గా దాసరి కుమారి సహాయ కార్యదర్శి గా ముద్దసాని సరోజన ఎంపికయ్యారు. అలాగేకార్యవర్గ సభ్యులుగా తోగరి కవిత,దాసరి సారమ్మ, దాసరి రజిత,ముద్దసాని విజయ, వేములపల్లి రమ, రాకెలా వాణి,కంచం జానకి,బండి దేవక్క,భీషెట్టి భాగ్యబ్మెరవేణి దివ్య,కొండె శైలజ తో ములుగు మండల బంజారుపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ గుంటోజు పావని నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్టల రాధిక, ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అల్లూరి సంధ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త ఏటూరునాగారం, సెప్టెంబర్ 14 ;

మండల కేంద్రంలోని దివ్య ఫోటో స్టూడియో నందు మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు చిదరాల వాసుదేవ్ అధ్యక్షతన ఆదివారంనిర్వహించిన సమావేశంనకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు గడ దాసు సునీల్ కుమార్ హాజరై తెలంగాణఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరా బాదులో ఈ నెల 19, 20, 21 తేదీలలో తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పో నుఏటూరునాగారం డివిజన్లోగఏటూరునాగారం,మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం,వాజేడు, నూగురు వెంకటాపురం మండలాలలోని ఫోటో, విడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు .ఫోటో ఎక్స్ పో ప్రొగ్రాంను సందర్శించి నూతనంగా మార్కెట్లోకి వస్తున్న కొత్త టెక్నాలజీలో మెలకువలతో పాటు వ్యాపార అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోటపెటల సర్వేశ్వరరావు, బోడ సారయ్య, బండి రమేష్, చిదురాల సాయి కృష్ణ, మడిగల సురేష్,కర్రీ.రవి, గుండ్లపెల్లి కార్తిక్, కోడం వివేక్, భూక్య రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సేవలు..

ప్రభాత వార్త వాజేడు

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు. గత మూడు నెలలుగా బస్సు సౌకర్యం లేక అనేక అగచాట్లు పడుతూ ఇంటర్ విద్యకు దూరం అవుతున్నారు, ఈ నేపథ్యంలో నిరుపేద గిరిజన విద్యార్థులు బస్సు సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందుల గురించి కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్ పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు, చివరికి విషయాన్ని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ దివాకర టి యస్ కు తగు సూచనలు అందించారు, దరిమిల ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ డిపో 1 డిఎం అర్పిత స్పందించి వాజేడు మండల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.ఈ బస్సు సోమవారం నుండి పొద్దున 9గంటలకు పేరూరులో బయలుదేరే వాజేడు మీదుగా ఏటూర్ నాగారం వెళుతుంది, తిరిగి సాయంత్రం నాలుగు గంటల తర్వాత వాజేడు నుండి పేరూరుకి ఈ బస్సు సౌకర్యం ఉంటుంది, మండలంలోని చంద్రుపట్ల, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట, కోరకల్లు, చెరుకూరు, గొల్లగూడెం, గుమ్మడి దొడ్డి, గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కాటం భీమయ్య జ్ఞాపకార్థం భవన నిర్మాణం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో తండ్రి కాటం భీమయ్య జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించి కన్నతండ్రి కి గుర్తింపును తెచ్చిపెట్టారు ఆయన సంతానం ఈ మేరకు ఆర్నకొండలోని ఆదర్శ యువజన సంఘంలో భవనాన్ని వారు తమ సొంత డబ్బులతో నిర్మించి మాలసామాజిక వర్గానికి అందించారు ఈ మేరకు ఆయన కొడుకులు కాటం శ్రీనివాస్ కాటంరవి కూతుర్లు కట్టే కోల సుగుణ అంబటి లు నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆదర్శ యువజన సంఘ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి వారు అందించిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించి ఇవ్వడం వారి మంచితనానికి మానవత్వానికి నిదర్శనమని వారు కోరారు

## మల్యాల లో ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో ఆదివారం జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురికి డయాబెటిస్ బిపి , చర్మవ్యాధులు, దంత సంబంధిత వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు, అంతేకాకుండా అవసరం ఉన్నవారికి ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించారు, కార్యక్రమంలో జగిత్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కోటగిరి సుధీర్ కుమార్ తో పాటు వైద్యులు శ్రావణ్ కుమార్ రాజశేఖర్ నరేష్ రామకృష్ణ తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

## వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణం చెందిన శ్రీ పావని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో మాదాపూర్ 2004 మంది రోగులకు ఉచిత బిపి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు, కార్యక్రమంలో



కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంగ ఆనందరెడ్డి వీడీసీ చైర్మన్ పట్ల మైపాల్ రెడ్డి కంచర్ల లక్ష్మణ చారి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వైద్య శిబిరానికి పళ్ళు వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజల ప్రముఖంగా ఉండాలని సూచించారు, నిజంగా చిన్న మల్లయ్య బెజ్జంకిచ్చిన దుర్గయ్య అట్లారామిరెడ్డి గుండేటి మోహన్, సింగరేణి మల్లేశం ,అయిల్నేని ప్రభాకర్ తూగుంట్ల రాజిరెడ్డి ,మిట్టపల్లి తిరుపతి, వైద్య సిబ్బంది జలంధర్ నరేష్ శ్రావణ్ దివ్య పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## పాఠశాల యాజమాన్యం ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలోని గర్వంద రవీందర్ చిన్న కుమార్తె దీప్తిక గత కొద్ది రోజుల కిందట వారింట్లో పాము కాటుకు గురై మృతి చెందడంతో దీప్తిగా చదువుకునే పాఠశాల యాజమాన్యం ఆర్థిక చేతను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈమెరకు చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో దీప్తిక ఏడవ తరగతి చదువుతోంది గత కొద్ది రోజుల్లో కిందట ఇంట్లో ఉన్న కిరాణం షాపులో పాముకరవడంతో మృతి చెందింది దీంతో పాఠశాల కరస్పాండెంట్ డిసిసి అధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అమ్మాయి మృతికి నివాళులు అర్పించి 5 నగదును అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాంబరాజు పాఠశాల ఇన్చార్జి మేడి శంబయ్య గౌడ్ ఉపాధ్యాయ బృందము మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పిట్ట మనోహర్ కు ఘనంగా సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకుండా గ్రామానికి చెందిన పిట్ట మనోహర్ ను ఘనంగా సన్మానించారు ఈ మేరకు ఆయన మాల మహానాడు మండల శాఖ అధ్యక్షునిగా నియామకం కావడంతో ఆర్నకొండ ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతి కోసం సంఘ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా రిజర్వేషన్ల అమలు చేయడం సరికాదని అన్నారు ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు దీనిపై మాల సోదరులను ఏకం చేసి ఐక్యతను చాటుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘం సభ్యులు కాటం శంకరయ్య మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య కుక్కల చంద్రయ్య కుక్కల రాములు తమ్ముడి మహేష్ కాటంరవి నాయిని కాంతయ్య తమ్ముడి కొండయ్య తమ్ముడి బక్కయ్య కాటన్ చంద్రయ్య పిట్ట భూమయ్య తమ్ముడి నర్సింగం తమ్మడి శ్రీనివాస్ తమ్ముడు ఆంజనేయులు తమ్ముడి మల్లేశంపాల్గొన్నారు

## జగ్గన్నపేటలో సైతం తప్పని యూరియా తిప్పలు

టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి

**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో సొసైటీ ముందు యూరియా కోసం ఆధార్ కార్డులతో మరియు రైతులు క్యూ లైన్ లో నిలబడి అవస్థలు పడుతున్నారని టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి తెలిపారు. గత పది సంవత్సరాలు గా యూరియా కోసం ఎప్పుడు కూడా క్యూ లైన్లు కట్టిన దాఖలాలు లేవని నాగజ్యోతి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం పోలీసులను పెట్టి పంపిణీ చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో మళ్లీ యూరియా కోసం క్యూ లైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి ప్రభుత్వం ఉన్నదా లేదా తెలియని పరిస్థితి ఉందని ఆమె ఆవేదన చెందారు.

# విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం



### - బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతుందని బిజెపి వేములవాడ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ వరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయలేదని అన్నారు. దీంతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన దుస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. బిజెపివైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికీ విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యా రంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. విద్యా రంగంలో సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంటి మహేష్, నాయకులు పిన్నింటి హనుమాన్లు, బిల్ల కృష్ణాచారి, సిర్రం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నర్సయ్య, మైలారం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నర్సయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజశేఖర్‌తోపాటు తదితరులున్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఆస్తి నష్టం

ముత్తారం, ప్రభాతవార్త



ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామంలో పెట్టాం రవి ఇంటిలో షార్ట్ సర్క్యూట్ సంభవించి ఆదివారం ఇంటిలోని ఫ్రిడ్జ్ తో పాటు బట్టలు విలువైన గృహపకరణాలు వంట సామాగ్రి దగ్ధమయ్యాయి. మధ్యాహ్నం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఈ ప్రమాదం సంభవించగా గమనించిన చుట్టుపక్కల వారు మంటలను చల్లార్చారు. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపాడు. బాధితునికి జరిగిన నష్టపరిహారం ప్రభుత్వం తరఫున ఇప్పించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులకు కోరుతున్నారు.

## అసమర్థ పాలనతో రైతాంగానికి యూరియా కొరత

తొర్రూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో నే రైతులకు యూరియా కొరత ఏర్పడిందని తొర్రూర్ అర్బన్ బిజెపి మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతకు మోడీ ప్రభుత్వం కారణమని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం విడ్డూరమని, మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి సరిపోయే విధంగా యూరియాను పంపించినప్పటికి, యూరియా ని కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్ కు అమ్ముకోవడం జరిగిందని విమర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండదండలతో మండల స్థాయి నాయకులందరూ ఆగ్రోస్ కేంద్రాలను నిర్వహించే వారిని బెదిరించి వారి అవసరానికి మించి యూరియాను తీసుకెళ్తున్నారని వాపోయారు. రైతులకు వచ్చే ఎరువుల మీద సబ్సిడీ కేంద్ర కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని దేశ రైతుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.

## టియుడబ్ల్యుజె(హెచ్143) కార్యవర్గ ఎన్నిక

గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(హెచ్-143) యూనియన్ మండల నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం గూడూరులో నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎస్‌కె యాకుబ్, ప్రధాన కార్యదర్శిగా బానోతు రామన్ననాయక్, కోశాధికారిగా గడ్డల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా జిమ్మిడి శ్రీనివాస్, కార్యదర్శిగా మంగ మహేందర్, జిల్లా కమిటి సభ్యుడిగా కమటం సంతోష్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో టియుడబ్ల్యుజె(హెచ్143) జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్ పాల్గొన్నారు.

## కేసముద్రంలో జిల్లా కలెక్టర్ పర్యటన

కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవా



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం కేసముద్రం మండలంలో పర్యటించారు. యూరియా పంపిణీ కేంద్రాలను సందర్శించి సరఫరా ప్రక్రియను పారదర్శకంగా ప్రణాళిక ప్రకారం రైతులకు అందించాలన్నారు. రైతు వివరాలతో ఆన్లైన్ మిషన్, రిజిస్టర్ లో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, యూరియా కోఆర్డినేషన్ కమిటీల మీటింగ్ ల ద్వారా రైతు లకు ముందస్తు సౌకర్యాలు కల్పించామన్నారు. నిత్యం యూరియా పంపిణి పై అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ లు, మండల ప్రత్యేకాధికారులు, వ్యవసాయ, సహకార తదితర విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులలో ఉంటున్నారని అన్నారు. అనంతరం అమీనాపురంలోని ఎం జె పి బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించి పిల్లలకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. వైద్య పరీక్షలు చేయించాలని, ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట డి ఏ ఓ విజయనిర్మల, డిఆర్డిఓ పి డి మధుసూదన్ రాజు, తహసిల్దార్ వివేక్, రాజేశ్వరరావు, ఎంపీడీవో క్రాంతి ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి సేవలు భేష్..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా ఆస్పత్రిలో వైద్యులు అందిస్తున్న సేవలపట్ల భేష్ అనిపించుకుంటుందని, అదేవిధంగా జిల్లా ఆస్పత్రిలో కొత్తగా ప్రారంభించిన సిటీస్కాన్ పేషెంట్లకు ఎంతోఉపయోగకరంగా ఉంటుందని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన పానుగంటి భిక్షపతి అనే వ్యక్తికి పక్షవాతంతో కూడిన లక్షణాలు ఉండడంతో జిల్లా ఆస్పత్రికి కుటుంబ సభ్యులు ఆలస్యం చేయకుండా తీసుకరాగా వెంటనే విధినిర్వహణలో ఉన్న డ్యూటీ డాక్టర్ మాచర్ల భిక్షపతి వైద్యులతో తక్షణమే ఓపీకి సంబంధించిన ప్రాసెస్ పూర్తిచేసిన అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం ఆదేశాల మేరకు సిటీస్కాన్ చేయించి వైద్యం ప్రారంభించినట్లు తెలిపారు. ఈసందర్భంగా డయాగ్నోసిస్‌కు సంబంధించిన ప్రక్రియను నిముషాల వ్యవధిలోనే పేషెంట్ ఆరోగ్య పరిస్థితులను దిగజారకుండా కాపాడగలిగామన్నారు. ప్రాణాపాయం నుంచి బయటపడిన పేషెంట్‌కు మరింత మెరుగైన వైద్యసేవలకోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి రెఫర్‌చేసినట్లు తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో వేగవంతమైన వైద్యం, ఆధునిక సౌకర్యాలను అందిపుచ్చుని వైద్యులు చేసిన సేవలపట్ల ప్రతీ ఒక్కరు కొనియాడారు. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రిలో లభించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో రోజుకు వందల సంఖ్యలో ఓపీ సేవలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆస్పత్రిలో రోజురోజుకు వైద్యులు పేషెంట్లకు అందిస్తున్న సేవలను వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రభాతవార్త కొనరావుపేట:

పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన ఎనిమిది మంది కుటుంబాలను ఆయన ఆదివారం పరామర్శించి తన ప్రగాఢ సంతాపను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి., మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కచ్చకాయల బాల్ రెడ్డి నాలుక సత్యం గొట్టే రుక్మిణి నీరటి సంజీవ్ ఉప్పుల గంగయ్య బొడ్డు రమేష్ సుంకరి రెడ్డి సుంకరి మహేష్, బుర్ర రమేష్ ఎర్రవెల్లి దాసు, దొబ్బల దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నేత జగన్ ఎక్స్ లెన్స్ అవార్డు

ప్రభాతవార్త కొనరావుపేట:




కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ నేత ఎర్రవెల్లి జగన్‌కు శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య లెక్స్ లెన్స్ 2025 అవార్డును అందుకున్నారు. డిప్లమా స్టూడెంట్ ఫెడరేషన్ స్టూడెంట్ చేసిన స్థాపించి డిప్లమా పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేసిన సేవను గుర్తించి, ఆదివారం ఆక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైదరాబాద్లో నిర్వహించిన ఇంజనీరింగ్ డే దినోత్సవం వేడుకల్లో భారతరత్న మొట్టమొదటి భారతదేశం ఇంజనీరింగ్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్స్ లెన్స్ అవార్డు అందజేసినట్లు జగన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## అస్తవ్యస్త రోడ్లను బాగు చేయండి

కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవా

ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం అనే విధంగా ఉన్న కేసముద్రం మున్సిపాలిటీ లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల దుస్థితిని పట్టించుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ డిమాండ్ చేశారు. కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రధాన రహదారి పొడవునా గుంతలు పడి, కంకర తేలి అధ్వానంగా మారిందన్నారు. చినుకు పడితే చాలు వాహనదారులు , ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, రాత్రి వేళలో ప్రయాణం చేసే వారు గుంతలను గమనించకుండా వెళ్లి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.

# మంథని రెడ్డిసంఘం అధ్యక్షుడిగా సురేందర్‌రెడ్డి

### ఉత్కంఠ పోరులో ఏకగ్రీవంగా ఎన్నిక

**మంథని,ప్రభాతవార్త:**



మంథని "రెడ్డిసంఘం" ఎన్నికల్లో ఉత్కంఠ పోరు నడుమ ముస్కుల సురేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.స్థానిక రెడ్డిసంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల



రేసులో పలువురు నామినేషన్లు వేయగా చివరకు ముస్కుల సురేందర్ రెడ్డి నామినేషన్ ఒక్కటే మిగలటంతో సురేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కర్క కొండలరెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఏలుక సత్యనారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మసిపట్ల రమణారెడ్డి, కోశాధికారిగా మూల శేఖర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు లంబు ప్రభాకర్ రెడ్డి,గంట్ల పురేందర్ రెడ్డి,బిల్ల రమణారెడ్డి,మాసిరెడ్డి రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా చందుపట్ల సుధాకర్‌రెడ్డి,గీట్ల భరత్ రెడ్డి, బెల్లంకొండ గిరిధర్ రెడ్డి, వ్యవహరించారు.

### మంత్రి సహకారంతో రెడ్డి సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా :

అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సంపూర్ణ సహాయ సహకారాలతో మంథని రెడ్డిసంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన రెడ్డిసంఘం అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి తెలిపారు. మంథని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు మంత్రి సహకారంతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా తాను ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన రెడ్డి సంఘ సభ్యులందరితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డిసంఘం అభివృద్ధికి త్వరలో ప్రత్యేక ప్రణాళికను తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

**మంథని, ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు గీట్ల భరత్ రెడ్డిని అయన శిష్యులు సాధన ఉన్నత పాఠశాల 1995 96 పూర్వ విద్యార్థులు అభినందించారు.ఆదివారం మంథని పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.అనంతరం ఆయన ఆశీస్సులను అందుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గీట్ల భరత్ రెడ్డి కు కెరియర్ పరంగా తామే మొదటి బ్యాచ్ అని, వారు అందించిన విద్య జ్ఞానం వల్లనే తాము జీవితంలో నిలదొక్కుకొని సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడుతున్నామన్నారు.ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదించిన ఘనత భరత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఏ గ్రామంలో పనిచేసిన, ఏ పాఠశాలలో పని చేసిన ఆయన విభిన్న శైలి తో విద్యార్థులకు విద్య బోధన చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతాడని అన్నారు. అయన మరిన్ని అవార్డులు అందుకోవాలని, ఉన్నత పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత భరత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తన బాధ్యతను మరింత పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు రేగళ్ల వినయ్, రావి శ్రీనివాస్, నాగుల రాజేందర్, ఓల్లాల శ్రీధర్, మార్పాక చంద్ర శేఖర్, పెంద్రి సుధాకర్ రెడ్డి, పెండ్యాల రాజేశ్వర్, కుక్కడపు రాము, కుక్కడపు రేఖారాణి, పెద్దిరాజు నాగేందర్,అబ్బిడి సంపత్ రెడ్డి, కొమురవేల్లి శ్రీధర్, ఉమారాణి, కౌసల్యా, నగరాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరుణ్ పటేల్ జన్మదిన వేడుకలు

### పేదలకు అన్నదాన కార్యక్రమాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



వ్యాపారవేత్త గాజుల చంద్రమోళి కుమారుడు వరుణ్ పటేల్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పంచారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్నేహితులు, బంధువులు, ఆత్మీయులు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో రాజకీయాలలో వ్యాపారాల్లో రాణించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గాజుల వంశీ, సన్నిహితులు బొజ్జపల్లి సురేష్ తదితరులున్నారు.

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

అనారోగ్యంతో మృతి చెందిన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి మిత్రులు అండగా నిలిచారు. పెద్దపల్లి మండలం పంతలపల్లి గ్రామానికి చెందిన తలమల రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, రాజేందర్ తో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు (200304 పదో తరగతి విద్యార్థులు) తమకు తోచినంత సహాయాన్ని అందించారు. ఆదివారం రాజేందర్ తల్లిదండ్రులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మిత్ర బృందం సేకరించిన రూ.20వేలను రాజేందర్ తల్లిదండ్రులకు అందించి సేవాదృక్పథాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో కుడిది భాస్కర్, ఈ.తి.రవికుమారి, గంగుల సతీష్‌రెడ్డి, శివకుమార, గణేష్, గోపు కుమార్, వింతల రోహిత్, వేముల రాజేందర్, కొత్తపల్లి సతీష్‌కుమార్, సడిగొట్ల నాగరాజు, మంజేళ్ళపు గ్రామకుమార్, పొరుపల్లల మహేందర్, బుర్రా రాజేష్, చందుగుల సురేందర్, భూతగడ్డ రాజు, కిర్తిరెడ్డి సందీప్, అదవారి మధుకర్, నారి సంతోష్‌కుమార్, గుండటి రమేష్, మార రమేష్, కాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

→

## రమేష్ కుటుంబాని పరామర్శించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండల ఈనాడు దినపత్రిక పాత్రికేయులు దాసరి రమేష్ మాతృమూర్తి దాసరి రాధమ్మ దశదిన కర్మ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కనగర్తి గ్రామంలో వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటాలకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాసరి లింగమూర్తి, ఈనాడు పాత్రికేయులు దాసరి రమేష్ లతోపాటు కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావు వెంట మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ, రాజయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి మహేందర్ రెడ్డి, జాగిరి కిషోర్ గౌడ్, ఉడిగే సదయ్య, కోడం శ్రీనివాస్, కత్తర్ల రామకృష్ణ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## సత్తా చాటిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ఈ నెల 14న కరీంనగర్‌లో జరిగిన దక్షిణ భారత ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు రజత పతకాలను సాధించారు.అండర్ 12 కేటగిరిలో 7వ తరగతి విద్యార్థిని కె.సహస్ర,అండర్ 14 కేటగిరిలో 9వ తరగతి విద్యార్థిని బి.సహస్ర ప్రతిభ కనబరిచి రజత పతకాలను సాధించారు.పతకాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ అభినందించారు. చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల్లోనూ మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.వీరికి ట్రైనింగ్ ఇచ్చిన మాస్టర్లు సమ్మయ్య, ఇ.శ్రీనివాస్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులకు అందుబాటులో యూరియా

### ఏడిఏ అంజనీ మిశ్రా

**మంథని,ప్రభాతవార్త:**




అందుబాటులో యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెంద వద్దని మంథని ఏడిఏ అంజని మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంథని మండలంలోని గ్రామాల్లో అందుబాటులో ఉన్న డిసిఎంఎస్,ఏఆర్ఎస్కే ద్వారా వంద మెట్రిక్‌టన్నులు అనగా 2,250 బస్తాల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందకూడదని ఆమె సూచించారు.రైతులు క్లస్టర్ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి యూరియా పొందాలని ఆమె కోరారు.

## ముస్కుల సురేందర్ రెడ్డి ఎన్నిక పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం

### నూతన అధ్యక్షున్నీ అభినందించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని,ప్రభాతవార్త:**



మంథని రెడ్డిసంఘం నూతన అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మంథనిప్రాంత కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం జరిగిన ఎన్నికల్లో సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కాంగ్రెస్ నాయకులు,కిసాన్‌సెల్ నాయకులు అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షునిగా రైతు సమస్యల పైన గత ప్రభుత్వం పైన అనేక సార్లు ఆందోళనలు చేసి రైతుల పక్షాన నిలిచిన సురేందర్‌రెడ్డి మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. సురేందర్ రెడ్డి ఎన్నికపట్ల కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పర్షవేన మోహన్ యాదవ్ తో పాటు పలువురు అభినందించారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



ఎండపల్లి ,ప్రభాతవార్త:

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ ఎన్జీవో కౌన్సిలర్ కడారి లత పేర్కొన్నారు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 12 నుండి 14 వరకు, ప్రపంచవ్యాప్తంగా 39 దేశాలలో వివిధ మత పెద్దలతో, బాల్య వివాహాల నిర్మూలన కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అవగాహన కార్యక్రమాలు చేపట్టిందని,జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనేది పిల్లలపై నేరాలు శిక్షించబడకుండా ఉండకుండా చూసుకోవడానికి అలాగే బాధితులకు న్యాయం , పునరావాసం లభించేలా చూసుకోవడానికి ఉద్దేశించింది,దానిలో భాగంగా ఆదివారం రోజున ఎండపల్లి మండలం ముంజంపల్లి అలాగే శానబండ గ్రామాల్లోని చర్చిలలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని,బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా రెండు విధించబడుతాయని, అదేవిధంగా బాల్యవివాహాల వల్ల భవిష్యత్తులో పిల్లలకు మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాలు వివిధ పథకాలు వర్తించవని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ ఎన్జీవో కౌన్సిలర్ కడారి లత పేర్కొన్నారు సందర్భంగా చర్చికి వచ్చినటువంటి వారితో బాల్యవివాహాలుజ జరుపబోవని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు, సందర్భంగా ఈ ప్రాంతంలో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే ఉచిత ఫోన్ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ సెంటర్1098 కి సమాచారం ఇవ్వాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో ముంజంపల్లి శానబండ చర్చ్ ల పాస్టర్లు ,ప్రజలు ,పాల్గొనడం జరిగింది.

## విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్
## నియోజకవర్గ కన్వీనర్‌గా వంశీ



గొల్లపల్లి, ప్రభాతవార్త :

ధర్మపురి నియోజకవర్గ విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ కన్వీనర్ గా జాతీయ విశ్వకర్మ లీడర్ అవార్డు గ్రహీత వ్యక్తిత్వ వికాస నిపుణులు అయిన గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన డా.తాడూరి వంశీ కృష్ణను నియమిస్తూ జాతీయ విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఫౌండర్ మరియు చీఫ్ విశ్వనదుల పుష్పగిరి నియామకపు ఉత్తర్వులు అందజేశారు.నియోజకవర్గంలోని విశ్వకర్మ యువతను సమీకరించి నాలెడ్జ్ సెంటర్ లక్ష్యాలను,ఆశయాలను అమలు చేసేలా యువతను సమన్వయం చేసుకుంటూ జ్ఞాన భాగస్వామ్యం పెంపొందించడం తో పాటు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను సమాజం లోకి తీసుకువెళుతూ అంకిత భావంతో పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వంశీకృష్ణకు పులువురు శుభాకాంక్షలు తెలిపారు.


## పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి
### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని వెంగలాయిపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా లోక మల్లారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మాజీ మంత్రి ఈశ్వర్ మన గ్రామం కోసం ఇచ్చిన నిధులను,మనం చేసిన అభివృద్ధిని చూపిస్తూ, రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిన్నం తిరుపతి, ఆత్మకూరు చందు,మధుకర్,గురజాల శ్రీనివాస్,సాగి సత్యనా రాయణ రావు,తోట మల్లేశం,రవి,ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, తిరుమనేని నరసిం హారెడ్డి, ఉమ్మెత్తుల భాస్కర్‌రెడ్డి,ఉప్పులంచ లక్ష్మణ్,మడిగల తిరుపతి, కాసెట్టి వీరేశం,బొడ్డు శంకర్, తిరుపతి నాయక్,రాచకొండ ఆనంద్,నాగుల రాజ శేఖర్ గౌడ్,విజయ్ యాదవ్,అరుణ్, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీ, పిఎంపి సంఘం
## మండల అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ



గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి సంఘ ఎన్నికలు జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ఎంపి ,పిఎంపి సంఘ భవనంలో నిర్వహించారు. సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా గూడ లక్ష్మీ మ్రనారాయణ, ప్రధాన కార్యదర్శి శాతర్ల రవి, కోశాధికారి సూరమల్ల సతీష్ లను ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరిం చిన సభ్యులకు, సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు కార్యక్రమంలో ఆర్ఎంపి ,పిఎంపి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుదారపు జ్ఞానేశ్వర్, కోశాధికారి చంద్రశేఖర్ రావు ఎథిక్స్ కమిటీ చైర్మన్ మహేందర్, లీగల్ అడ్వైసర్ శేఖర్, గొల్లపల్లి ఆర్ఎంపి, పి.ఎం.పి సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ బ్రహ్మోత్సవాలలో కుంకుమార్చన



గొల్లపల్లి, ప్రభాతవార్త :

విశ్వకర్మ బ్రహ్మోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని గాయత్రి మాత సంఘ భవనంలో రెండవ రోజు ఆదివారం ఉదయం స్వామి వారికి నిత్య పూజల అనంతరం మయబ్రహ్మ పూజ నిర్వహించారు. సాయంకాలం మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు, యువతులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## మిషన్ భగీరథ నిర్వహణ లోపం... రైతుల పాలిట శాపం

గొల్లపల్లి, ప్రభాతవార్త :




మిషన్ భగీరథ ,గ్రిడ్ అధికారుల నిర్వహణ లోపం కారణంగా గొల్లపల్లి శివారులో నీ రైతుల పంటలు దెబ్బ తింటున్నాయి . గొల్లపల్లి మండల కేంద్రంలోని గొల్లపల్లి శివారులో జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారి పక్కన గల రైతుల వ్యవసాయ భూముల నుండి మిషన్ భగీరథ పైపులు వేశారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అప్పటి కాంట్రాక్టర్లు భగీరథ పైపులను పైపైనే వేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి పైపులు పగలడం వల్ల నీరు లీకవాటంతో పంటలు చెడిపోవటంతో పాటు పంట దిగుబడి రావడం లేదని పంట చెడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులు పగిలిన ప్రతిసారి రైతులు అధికారులతో మొరపెట్టుకోవటం సిబ్బంది వచ్చి వాటిని మరమ్మత్తులు చేయడం ఆనవాయితీగా మారిందని తాత్కాలిక మరమ్మతులు తప్ప శాశ్వత పరిష్కారం దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. పైపులైనును ఇతర చోటుకు తరలించాలని విన్నవించినా అధికారులు స్పందించటం లేదన్నారు. అధికారుల నిరక్ష్యం వల్ల తాము ప్రతి సారి పంటను నష్టపోవాల్సి వస్తుందని నీరు నిలిచి ఉండడంతో దిగుబడి సరిగా రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పైపులు శాశ్వత పద్ధతిలో మరమ్మతులు చేయించాలని లేనిపక్షంలో పైపులను అక్కడి నుండి వేరే చోటికి తరలించాలని రైతులు కోరుతున్నారు.

## గ్రూప్I పరీక్ష నిర్వాహణలో విఫల మైన ప్రభుత్వం
### -గాలి పెల్లి మహేష్

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిలా ్లబుగ్గారం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గాలి పెల్లి మహేష్ ఆరోపించారు. గ్రూప్ 1పరీక్ష నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మహేష్ ఆరోపించారు.ఆదివారం మహేష్ బుగ్గారం లో విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్ 1 నోటిఫికేషన్ పైన అప్పట్లో ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి చిక్కడపల్లి లైబ్రరీలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరవాత 29 జీవో రద్దు చేస్తామని విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏమైందన్నారు.అట్టి జీవోను రద్దు చేయకుండ నిర్వహించి ఓసి లకు 50శాతం మేలు చెశారనీ ఆయన విమర్శించారు. హైదరాబాద్ కోఠిలోని ఉమెన్స్ కాలేజీలో ప్రిలిమ్స్ కు మ్నాత్ర సెంటర్ కు అందరికి అవకాశం ఇచ్చి మెయిన్స్ పరీక్షకు అబ్బాయిలకు కేటాయించకుండా కేవలం అమ్మాయిలకు మాత్రమే కేటాయించి వారి నుండి కోట్లలో రూపాయాలు దండుకొని ఈ ఒక్క సెంటర్ నుండే 62 మంది అమ్మాయిలు మెయిన్స్‌కు అర్హత సాధించండలో అంతర్యామేమిటని ప్రశ్నించారు.ధీంతో విద్యార్థులు రోడ్ల పై కి వచ్చి ధర్నాకు దిగే పరిస్థితి నెలకొందన్నారు. కోర్ట్ ను ఆశ్రయించ్నడతో గ్రూప్ 1 రద్దు చేసి మల్లి నిర్వహించే పరిస్థితి నెలకొందనీ ద్వజమేత్తారు.విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని చెబుతూ నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తు, విద్యార్థులకు మద్దతు తేలుపుతామని గాలి పెల్లి మహేష్ తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళల అభ్యున్నతికి కృషి

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



ఇందిరమ్మ రాజ్యంలో మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు మహిళలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులగా చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఇందిరా మహాళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని సిఎం సంకల్పించారని అన్నారు. ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు 20వేల కోట్ల పైచిలుకు కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. వేములవాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస పార్టీ ప్రభుత్వానికి ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

---

# బొడ్డెమ్మ... బొడ్డెమ్మ... కోల్.. బిడ్డాలెందారు కోల్..

## హుజురాబాద్ డివిజన్‌లో..

## భక్తిశ్రద్ధలతో మూడు రోజులుగా బొడ్డెమ్మ ఆటలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





సృష్టిలోని ప్రతి పదార్థం మట్టి నుండే పుడుతుంది.. మట్టిలోనే కలిసిపోతుంది. పుడమి తల్లికి (మట్టి), మనిషికి ప్రకృతిలోని తీరొక్కపూలతో మానవ సంబందాలు అంతా ఇంత కాదు. అందులో తెలంగాణ సంస్కృతికి జీవన విధానానికి తొమ్మిది రోజుల పాటు గౌరి దేవిని బొడ్డెమ్మగా మట్టితో చేసి, పూజించే పరమపవిత్రమైన బొడ్డెమ్మ ఆటలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాలతో పాటు జిల్లా పరిధిలో భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మ ఆటల పండుగ సందడితో ప్రారంభమైంది. ఈనెల 20వ తేదిన బొడ్డెమ్మ నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ తొమ్మిది రోజుల పాటు జరిగే బొడ్డెమ్మ ఆటలు శుక్రవారం రాత్రి నుండి ఎక్కడ చూసిన గ్రామాలలో యువతులు, మహిళలు, పిల్లలు అంబరాన్నంటే సంబరాలతో వారి వాకిళ్లలోను, మరికొన్ని చోట్ల దేవాలయ ప్రాంగణంలోని వాకిళ్లలో వాకిలిని పేడ, జాజు రంగు (ఎర్రమట్టి)తో అలికగా, మరికొందరు కొత్త పీటలపై రంగు రంగుల ముగ్గులతో అలంకరించి అందులో బొడ్డెమ్మను ప్రతిష్ఠించి, పసుపు, కుంకుమలతో తీరొక్క పూలతో అలంకరించి, ప్రత్యేకమైన పాటలు.. బొడ్డెమ్మ... బొడ్డెమ్మ... కోల్.. బిడ్డాలెందారు కోల్.. అంటూ భక్తిశ్రద్దలతో మహిళలు రాత్రి 10గంటల వరకు ఆటలు ఆడారు. ఈ బొడ్డెమ్మ పండుగ మట్టి, ప్రకృతితో లభించే పూలతో ముడిపడిన ఓ విశిష్టమైన ప్రకృతి పండుగ అని మహిళలు అన్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడే ఈ బొడ్డెమ్మ ఆటలు మనిషికి, మట్టికి, ప్రకృతికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందని మహిళలు వెల్లడించారు. బొడెమ్మ ఆటల తెల్లవారు 21వ తేది ఆదివారం పిత్రు అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభమై ఎనిమిది రోజుల పాటు చిన్న బతుకమ్మలను పూజించి, ఆ మధ్యలో ఒక రోజుఎడమ విడిచి, ఆ తదుపరి తొమ్మిదోవ రోజున 29వ తేదిన సోమవారం సద్దుల పెద్ద బతుకమ్మ పండుగతో బతుకమ్మ ఆటలు ముగుస్తాయి. బతుకమ్మ ఆటలు ఆడిన మహిళలు, యువతులు, పిల్లలు బతుకమ్మలను చెరువులలో, కుంటలలో, వాగులలో నిమజ్జనం చేస్తారు. పెద్ద బతుకమ్మ తెల్లవారు ఎడమ తదుపరి రోజు 02వ తేది గురువారం విజయదశమి (దసరా పండుగ) జరుపుకుంటారు. తెలంగాణ సాంప్రదాయాన్ని చాటే ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వనితలు వారి అభిప్రాయాలను ప్రభాతవార్తతో వ్యక్తం చేసారు.

---

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్పల్లి కరాటే విద్యార్థులు. ఆదివారం మహాలక్ష్మీ ్మ గార్డెన్ కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఛాంపియన్స్ కరాటే డు అకాడమీ తెలంగాణా స్టేట్ ఆర్గనైజర్ ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఎ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మెట్ పల్లి కి చెందిన 16 మందికి కరాటే విద్యార్థులు వివిధ విభాగాల్లో 6 బంగారు పథ కాలు, 2 వెండి పథకాలు, 8 కాంస్య పథకాలు గెలుపొందారు. అలాగే అత్యధిక బంగారు పథకాలు సాధించినా వంశీ నాయుడు మాస్టర్ కరాటే అసోసియేషన్‌కు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కైవసం చేసుకున్నారు. అనంతరం టోర్నమెంట్ ఆర్గనైజర్ ప్రసన్నకృష్ణ గార్ల చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు,ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 400 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏం.ఎల్.ఏ గంగుల కమలాకర్, కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వెలిచెల రాజేందర్ రావు, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ప్రసన్న కృష్ణ, ప్రభాకర్,జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు వంశీనాయుడు, కరాటే విద్యార్థులు



---

# బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి

## అంతిమయాత్రలో బిఆర్ఎస్ నేతలు



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి అనారోగ్యంతో మరణించగా స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా శనిగరం గ్రామంలో మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్,మాజీ ఎంపి బోయిన్పల్లి వినోద్ కుమార్ లతో కలసి రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య,పడిగలా రాజు లు అంతిమయాత్రలో పాల్గొని భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీహరి మృతి పార్టీకి తీరనిలోటు అని వారు పేర్కొన్నారు.

# మత్తుకు బానిసైతే భవిష్యత్తు చిత్తే

- ◆ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- ◆మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీకి అందరూ తరలి రండి
- ◆పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మత్తుకు బానిసైతే భవిష్యత్తు చిత్తవుతుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఈనెల 16న మంగళవారం మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి మొదలై జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎంబి గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవగాహన ర్యాలీ కరపత్రాన్ని ఆదివారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..దేశంలో ఉన్న యువత పెడదారులు పట్టకుండా మాదకద్రవ్యానికి దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని మనమందరం కలిసి నిర్మిద్దామని, అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపి పటిష్టమైన కార్యచరణను చేపడుతున్నారని తెలిపారు. పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవగాహనను కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి యువతను మేల్కొలిపే చర్యలు అభినందనీయమని అన్నారు. ఈ ర్యాలీ లో అధిక సంఖ్యలో యువత, ప్రజలందరూ పాల్గొని చక్కని సందేశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్, మండల అధ్యక్షులు ఒజె అజయ్, రాహుల్, జడల రాజు, సోన్నయిటికం శివరామకృష్ణ, కోలిపాక శ్రవణ్, తిరుమలేశ్, రాకేష్, మాజీ కౌన్సిలర్ నూగిల్లా మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య నీతి శతకం పుస్తకావిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :

స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బొమ్మల మేడిపల్లికి చెందిన కొత్తూరు రాజయ్య రచించిన రాజయ్య నీతి శతక పుస్తకాన్ని స్థానిక సి. ప్రభాకర్ గ్రంథాలయం ఆవరణలో ప్రముఖ కవి ఒటారికారి చిన్న రాజన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టింది ప్రతిదీ గిట్టుతుంది కానీ పుస్తకానికి మరణం లేదన్నారు. పుస్తకాన్ని మించిన నేస్తం లేదని అది తరగని సంపాదని కొనియాడారు. అనంతరం పుస్తకాన్ని రచించిన రాజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రభాకర్ గ్రంథాల నిర్వాహకులు, కవులు చిన్న విశ్వనాథం, నాగరాజు, శ్యాంసుందర్, విద్యాసారయ్య, బద్ది నరసయ్య,కళ్యాణ చారి, రాజకుమార్,ముక్రం, శంకర్, నరేందర్, రాజబోసు, మహేష్ పాల్గొన్నారు.